01 . 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 264 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## జెనవాడే సంగప్ప మాతృమూర్తిని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**
హైదరాబాద్ లోనీ రినోవా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప మాతృమూర్తి శాంతమ్మను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. శాంతమ్మకు రెండు రోజుల కిందట వెన్నుముక

# ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

• పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి

- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లియర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం రేవంత్
- శారద పీఠం భూములు కొనసాగింపు
- జలమండలికి కేటాయింపులు రద్దు
- అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

*సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.*



**హైదరాబాద్,ఫిబ్రవరి28 వెలుతురు:**
మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల




## పట్టుదలతో అందరం కలిసి మహా జాతరను విజయవంతం చేశాం

- అభివృద్ధి పనులు అనేవి నిరంతర ప్రక్రియ.
- 200 సంవత్సరాలు నిలిచిపోయేలా పనులు చేశాం.
- పూర్తికాని 5 శాతం పనులను వెంటనే పూర్తి చేయాలి.
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి.
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

**ములుగు జిల్లా వెలుతురు ఫిబ్రవరి 28:**
గత నెల 28 నుండి 31వ తేదీ వరకు జరిగిన మేడారం మహా జాతర విజయవంతం కావడానికి అందరం పట్టుదలతో పనిచేయడం వల్లే విజయవంతమైందని, మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం



మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం నకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పున సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కుటుంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



## రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయింది

- హైడ్రాతో సామాన్యులను గోసపెడుతుంది.
- రైతు భరోసా, రైతు బీమా అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్...
- బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**కామారెడ్డి వెలుతురు ఫిబ్రవరి 28:**
రాష్ట్రం లో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అంశంతో పాటు , రాష్ట్రంలో జరుగుతున్న అనేక ఘటనల్లో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని, శాంతిభద్రతలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి చోద్యం చూస్తుందని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. బి జె ఎల్ పి సమావేశం శనివారం రోజున బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. రేవంత్ రెడ్డి పాలెంలో రాష్ట్ర పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. రైతు భరోసా,



## గ్రామోద్యోగ వికాస్ యోజనలో భాగంగా 530 మందికి లబ్ధి

**సికింద్రాబాద్, వెలుతురు ఫిబ్రవరి 28:**
గ్రామీణ ఉపాధి బలోపేతం, స్వయం ఉపాధి ప్రోత్సాహం లక్ష్యంగా ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (KVIC) ఆధ్వర్యంలో గ్రామోద్యోగ వికాస్ యోజన కార్యక్రమం శనివారం సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ సర్కిల్ సమీపంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో నిర్వహించారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ శ్రీ జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కేవిఐసి చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ సమక్షంలో లబ్ధిదారులకు

## సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సాయిప్రసాద్

పలువురు ఉద్యోగులు అభినందనలు



## విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

- చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా
- దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు
- కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం

**హైదరాబాద్,ఫిబ్రవరి28 వెలుతురు:**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల



## భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

- అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశం
- పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




**హైదరాబాద్,ఫిబ్రవరి28 వెలుతురు:**
ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు

## బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

మృతులు కుటుంబాలకు

2లక్షల పరిహారం ప్రకటన



## బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం



- పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాలు
- సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు



## వేట్లపాలెం ఘటనలో 23కు చేరిన మృతుల సంఖ్య

- మృతుల కుటుంబాలకు 20లక్షల చొప్పున సాయం
- క్షతగాత్రులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తి చికిత్స
- బాణాసంచా తయారీ కేంద్రాల్లో పక్కాగా నిబంధనలు
- పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

ఘటనా స్థలిని పరిశీలించిన సిఎం చంద్రబాబు



**కాకినాడ,ఫిబ్రవరి28 వెలుతురు:**
కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు

వెలుతురు

# చిన్న పత్రికలకు నెలకు లక్ష రూపాయలు ప్రకటనలు ఇవ్వాలి

**- కాపు పొలిటికల్ జే ఏ సి చైర్మన్ వేల్పూరి**



**విజయవాడ వెలుతురు ఫిబ్రవరి 28:** ప్రభుత్వం ఇచ్చే అడ్వర్టైజ్మెంట్లు చిన్న పత్రికల కు ప్రాణవాయువులాంటివని , అటువంటి చిన్నపత్రికలకు ఇచ్చే అడ్వర్టైజ్మెంట్లు విషయంలో అంతులేని వివక్ష కొనసాగుతుందని కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు ఆరోపించారు. ఆయన ఒక ప్రకటన చేస్తూ పెద్ద పత్రికలలో పనిచేసిన సీనియర్ జర్నలిస్టులు కొందరు సొంతంగా చిన్న పత్రికలు ప్రారంభించి తమ కాళ్ళపై తాము నిలబడుతూ, మరి కొంతమందికి ఉపాధి చూపిస్తూ, సమాజానికి సేవ చేస్తున్న చిన్న పత్రికలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందనీ కొందరు ఐ అండ్ పి ఆర్ అధికారులు అవినీతికి, అక్రమాలకు అలవాటైపోయి చిన్న పత్రికల అంటే చిన్న చూపు చూస్తున్నారనీ ఘాటుగా విమర్శించారు. పెద్ద పత్రికలకు పంచ భక్ష్య పరమాన్నాలు వడ్డించి, చిన్న పత్రికలకు కనీసం గంజినీళ్ళు కూడా పోయక పోవడం దారుణమన్నారు. సుమారు 200 పత్రికలకు పైగానే ఉన్నా వాటికి ఏమాత్రం యాడ్స్ ఇవ్వక పోవడం క్షంతవ్యం కాదు. చిన్న పత్రికల ఘోష ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. పెద్ద పత్రికలుగా చెప్పుకుంటున్న కొన్ని పత్రికలు ప్రభుత్వానికి వంత పాడుతున్నాయని ఒకే ఒక్క కారణంతో వాటికి కోటానుకోట్ల రూపాయల యాడ్స్ రూపంలో ప్రభుత్వ సొమ్ము దుమ్ము,దుమారం చేస్తున్నాయని దుయ్యబట్టారు. గతంలో ఒక్క సాక్షి దినపత్రిక కి 500 కోట్లు అక్రమంగా ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి, చిన్న పత్రిక లను మోసం చేశారు. నేడు కూటమి ప్రభుత్వం కూడా తప్పులు చేస్తే నష్టం జరిగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ పరంగా ఇచ్చే యాడ్స్ విషయంలో చిన్న పత్రికలకు అంటరానివారిగా చూడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమానతలు చూపుతున్న కొందరు ఐ అండ్ పి ఆర్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, చిన్న పత్రికలకు నెలకు లక్ష రూపాయలు యాడ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ మంజూరులో కూడా చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని. పక్షపాత వైఖరి అవలంబించే ఐ అండ్ పి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్ద పత్రికలే కాకుండా చిన్న పత్రికలు కూడా ప్రభుత్వపరమైన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు అన్నింటిని కవర్ చేస్తున్నాయని అందువలన పక్షపాత వైఖరి మానుకోవాలని కోరారు.

**ఎన్ ప్యానెల్మెంట్ ని రద్దు చేయాలి**

ఎన్ పానెల్మెంట్ పేరుతో అవాంతరాలు సృష్టించి చిన్న పత్రికల ను అణచి వేయాలని దుష్ట ఆలోచన చేస్తున్నారని. నాలుగు స్తంభంగా పిలవబడే పత్రికా వ్యవస్థలో ఇటువంటి చిన్న పెద్ద తేడా అసమానతలను తొలగించాలని కోరారు. ఎవరు సీనియర్ , ఎవరు ఎడిటర్ మన విషయాలపై కూలంకషంగా పరిశీలించడం మీదట అందరికీ ప్రభుత్వ యాడ్స్, అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# భారత్ అందరిది ద్వేషానికి తావు లేదు.

**- భారత్‌ను, రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ఎప్పటికీ కాపాడుతుంది**

**- డా. రేఖా బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:** భారతదేశం వైవిధ్యంలో ఐక్యతను ప్రతిబింబించే గొప్ప దేశమని, ఈ దేశ నిర్మాణంలో అన్ని మతాలు, అన్ని వర్గాలు సమానంగా తమ పాత్రను పోషించాయని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖా బోయలపల్లి పేర్కొన్నారు. ద్వేషాన్ని ప్రోత్సహించే, దేశాన్ని విభజించే చర్యలు భారత రాజ్యాంగ స్ఫూర్తికి, దేశ ఆత్మకు విరుద్ధమని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆధునిక భారత విద్యా వ్యవస్థకు పునాది వేశారని, డా. ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచానికి గర్వకారణంగా నిలిపారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు అశ్ఫాకుల్లా ఖాన్ తన ప్రాణత్యాగంతో దేశ స్వేచ్ఛ కోసం పోరాడారని, నేడు వేలాది ముస్లిం సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దులను కాపాడుతున్నారని తెలిపారు. ఇది భారతదేశం అందరిదని, ప్రతి పౌరుడి త్యాగంతో నిర్మించబడిన దేశమని ఆమె అన్నారు. అటువంటి దేశంలో "ఈ రహదారి ముస్లింలకు కాదు" అనే వాక్యాలు కనిపించడం అత్యంత ఆందోళనకరమని, ఇది కేవలం ఒక అవమానం మాత్రమే కాకుండా భారత రాజ్యాంగంపై జరిగిన ప్రత్యక్ష దాడిగా ఆమె పేర్కొన్నారు. ఈ విధమైన చర్యలు దేశ సమగ్రతను దెబ్బతీసే ప్రమాదకర ధోరణులకు నిదర్శనమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని ఏకం చేయాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందని, ద్వేషాన్ని ప్రోత్సహించే పరిస్థితులపై మౌనం పాటించడం దేశానికి హానికరమని డా. రేఖా బోయలపల్లి అన్నారు. 140 కోట్ల భారతీయులను మతం, కులం, ప్రాంతం అనే తేడాలు లేకుండా సమానంగా చూడటం, వారందరి హక్కులను రక్షించడం దేశ నాయకత్వం యొక్క ప్రాథమిక బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ భారత రాజ్యాంగాన్ని, సమానత్వాన్ని, న్యాయాన్ని, ప్రతి పౌరుడి గౌరవాన్ని రక్షించడానికి అంకితభావంతో పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని, ద్వేషం మరియు విభజన రాజకీయాలను ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని ఆమె తెలిపారు. ద్వేషం దేశాన్ని బలహీనపరుస్తుందని, ఐక్యత మాత్రమే భారతదేశాన్ని మరింత బలంగా, శక్తివంతంగా నిలబెడుతుందని డా. రేఖా బోయలపల్లి పేర్కొన్నారు. భారత రాజ్యాంగం, భారత ఆత్మ, ప్రతి భారతీయుడి గౌరవాన్ని కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని ఆమె స్పష్టం చేశారు.

# దేవాదాయశాఖలో ప్రతి సోమవారం ధర్మవాణి

**- అంతర్గత సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ**

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**

ఎండోమెంట్స్ కమిషనర్ శ్రీ హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖలోని సమస్యల పరిష్కారార్థం ప్రత్యేక కార్యక్రమమైన 'ధర్మవాణి' కి శ్రీకారం చుట్టారు. శాఖలోని ఎవరైనా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి డైరెక్టర్ కార్యాలయంలో. ఉద్యోగులు, అర్చకులు లేదా ఇతరులు ఎవరైనా సరే డైరెక్టర్ గారిని కలవవచ్చని తెలిపారు. ఈ ధర్మవాణి' కార్యక్రమంలో ధర్మబద్ధమైన సమస్యలను తక్షణమే లేదా గరిష్టంగా వారం రోజులలో పరిష్కరిస్తామని తెలిపారు. శాఖ ప్రధాన కార్యాలయం, డీసీ, ఏసీ, ఈఓ కార్యాలయాల్లో చేయాల్సి ఉండి చేయని పనులు లేదా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. దరఖాస్తు పరిష్కారమైన తర్వాత సంబంధిత వ్యక్తులకు కార్యాలయం నుండి సమాచారం అందజేస్తామని డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిష్కరించలేని సమస్యల విషయంలో ఎందుకు పరిష్కరించలేక పోయామో కూడా వివరంగా తెలియజేస్తామని తెలిపారు.

# విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయండి

- విద్యా రంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి?
- టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గు చేటు
- విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇది
- అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్ కు విలువేముంది?
- విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు?
- చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా?
- కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 45కు పెంచడం దుర్మార్గం
- పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం
- విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇది
- ఉపాధ్యాయులను అవమానించిన విద్యా కమిషన్
- స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది?
- ఉపాధ్యాయులారా... మీకు అండగా బీజేపీ ఉంటుంది
- ఇండ్ల కూల్చివేతలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం
- మావోయిస్టుల విషయంలో రేవంత్ రెడ్డిది ద్వంద్వ వైఖరి
- అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారు... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:** విద్యా రంగ అభివృద్ధి కోసం అవసరమైన సిఫారసులు చేయకుండా ఉపాధ్యాయుల జీతాలు తగ్గించాలంటూ విద్యా కమిషన్ నివేదిక ఇవ్వడం సిగ్గు చేటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "విద్యా కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తులకే నైతికత లేదు. ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా ఏసీ గదుల్లో కూర్చుని రూపొందించిన నివేదిక అది. రిపోర్టును చెత్తబుట్టలో వేయండి. ఒకరకంగా చెత్తబుట్ట కూడా అవమానకరంగా భావించే నివేదిక ఇది. ఆ నివేదికను తీసుకెళ్లి మూసీలో విసిరేయండి."అని అన్నారు. ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసి అవమానించేలా నివేదిక ఇచ్చిందన్నారు. ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 45కు పెంచాలని చేసిన సిఫారసులను అమలు చేస్తే పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా విద్యార్థులంతా ఇకపై స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజున మధ్యాహ్నం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నారాయణ, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పు భాష తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.... తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టింది. విద్యాశాఖకు గత రెండేళ్ల నుండి మంత్రి లేరు. గత ప్రభుత్వంలోనూ విద్యాశాఖలో స్కావెంజర్లు లేరు. పేద విద్యార్థుల ఆశలు కలగానే మిగిలిపోతున్నాయ్. స్కూళ్లు ఉన్న చోట టీచర్లు లేరు. టీచర్లు ఉన్న చోట విద్యార్థులు లేరు. అందరూ ఉన్న చోట కనీస సదుపాయాలు లేవు. డ్రాపవుట్స్ సంఖ్య పెరుగుతోంది. విద్యార్థులకు ప్రోత్సాహకం లేదు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుదామంటే ఫీజులు భరించలేని పరిస్థితి. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వలేని దుస్థితి. ఉద్యోగులకు డీఏలు ఇవ్వరు. బకాయిలు ఇవ్వరు. రిటైర్డ్ ఉపాధ్యాయులకు రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వరు. విద్యా రంగం ఇన్ని సమస్యలతో కునారిల్లుతుంటే... విద్యా వ్యవస్థను ఏ విధంగా మెరుగుపర్చాలనే సోయి లేకుండా విద్యా కమిషన్ పూర్తి భిన్నంగా నివేదిక ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసలు విద్యారంగంపై అవగాహనే లేదు. విద్యా కమిషన్ లో విద్యావేత్తలు లేరు. విద్యా రంగ నిపుణులు లేరు. కనీసం విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులతో, విద్యా వేత్తలతో కూడా మాట్లాడిన దాఖలాల్లేవు. ఇవేమీ చేయకుండా ప్రభుత్వానికి ఆర్థిక భారం అవుతుందనే సాకుతో టీచర్ల జీతాల్లో కోత పెట్టాలని చెప్పడం విడ్డూరం. ప్రపంచంలో ఆదర్శవంతమైన విద్యను అందిస్తున్న దేశం ఫిన్ ల్యాండ్. ఆ దేశంలో ఉపాధ్యాయులకు, ప్రొఫెసర్లకు మాత్రమే అత్యధిక జీతాలు అందిస్తున్నారు. అందుకే విద్యలో ప్రపంచంలోనే అన్ని దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని చెప్పడమేంటి? జీతాలు తగ్గిస్తే విద్యా రంగ వ్యవస్థ బాగుపడుతుందా? దేని ప్రకారం జీతాలు తగ్గించాలని సిఫారసు చేశారు? ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వాళ్లంతా పేద పిల్లలే. అట్లాంటి పిల్లలు 35 మార్కులొస్తే పాస్ అయ్యే అవకాశముంది. కానీ ఆకునూరి మురళీ కమిషన్ మాత్రం 35 నుండి 45 మార్కులకు పెంచడం దుర్మార్గం. దీనివల్ల పేద పిల్లలంతా ఇక ఉన్నత విద్యకు వెళ్లలేరు. స్కూల్ స్థాయికే పరిమితమై ఆగిపోతారు. విద్యా రంగానికి ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు సీనియారిటీ ఆధారంగా హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇస్తున్నారు. కమిషన్ మాత్రం అందుకు భిన్నంగా నేరుగా హెడ్మాస్టర్ పోస్టుకు పరీక్షలు నిర్వహించాలని చెప్పడం విడ్డూరం. ఆకునూరు మురళి అర్బన్ నక్సలైట్ భావజాలం. ఆయన ఆధ్వర్యంలో కమిషన్ వేయడాన్ని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలోని కమిషన్ ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రభుత్వం ఏం సాధించింది? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వంద్వ విధానం అవలంబిస్తున్నారు. లొంగి పోయిన మావోయిస్టులను పిలిచి ప్రోత్సహిస్తున్నారు. మరోవైపు అర్బన్ నక్సలైట్ భావజాలమున్న వాళ్లను కమిటీలు, కమిషన్లలో వేస్తున్నారు. విద్యా రంగం అభ్యున్నతి కోసం సిఫారసులు చేయకుండా ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని చెబుతున్న విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయండి. లేకపోతే మూసీలో పడేయండి. రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తులకే నైతికత లేదు. ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా ఏసీ గదుల్లో కూర్చుని రూపొందించిన నివేదిక అది. ఉపాధ్యాయులంతా మనోభావాలను దెబ్బతీసి అవమానించడమే అవుతుంది. టీచర్లలంతా ఏకమవ్వాలి. ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ అండగా ఉంటుంది. తెలంగాణ రైతాంగానికి వెంటనే రైతు భరోసా ఇవ్వాలని పేర్కొంటూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కార్యాచరణ చేపట్టబోతోంది.

సంక్రాంతి పండగ అయిన వెంటనే రైతు భరోసా నిధులను జమ చేస్తామని ఒకసారి మున్సిపల్ ఎన్నికలైపోగానే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 4న మరోసారి హామీలిచ్చారు. కానీ ఇంతవరకు ఆ హామీని అమలు చేసిన దాఖలాల్లేవు. ఇప్పటి వరకు రైతు భరోసా రెండు వాయిదాల పైసలు రైతులకు బాకీ ఉన్నారు. మూడో వాయిదా వచ్చే సమయానికి రైతు భరోసా పైసలిచ్చి. మిగిలిన రెండు వాయిదాలను ఎగ్గొట్టేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నరు. ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలయ్యాక రైతు భరోసా పైసలను ఇవ్వకుండా పూర్తిగా ఎగ్గొట్టాలని చూస్తున్నారు. తక్షణమే రైతు భరోసా సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయాలి. లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారు. కాంగ్రెస్ ది కూల్చివేతల ప్రభుత్వం. ఇండ్లు కూలుస్తున్నారు. గుడులను కూలుస్తున్నారు. ఇట్లనే ఉంటే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చి వేస్తారు. నరేంద్రమోదీ ప్రభుత్వం 4 కోట్ల ఇండ్లను కట్టించి పేదలకు ఇండ్లు నిర్మించడంలో ముందుంటే.. కాంగ్రెస్ కూల్చివేతల్లో ముందుంది ఉంది. కూల్చివేతల్లో దేశంలోనే రేవంత్ ప్రభుత్వం ముందుంది. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ వాళ్లకు దరఖాస్తు చేసుకుంటే.... కూల్చివేతల్లో గిన్నిస్ రికార్డ్ రేవంత్ రెడ్డికే దక్కుతుంది. కోకోపేటలో వక్ఫ్ బోర్డు భూముల జోలికి వెళ్లరు. మైనింగ్ భూముల జోలికి వెళ్లరు. కానీ అధ్యాత్మికమైన శారదా పీఠంలోని గుడులను కూలుస్తున్నరు. పేదల ఇండ్లను కూలుస్తుంటే ప్రతి ఒక్కరూ అయ్యో పాపం అంటుంటే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సైకో మాదిరిగా ఆనందం పొందుతున్నారు. అసలు పేదల ఇండ్లు కూల్చడానికి మీకు మనసెలా వచ్చింది? ఒకనాడు రేవంత్ రెడ్డే పేదల ఇండ్లను ఎట్లా కూలుస్తారని ప్రశ్నించారు కదా? ఇప్పటికైనా సీఎం తన రాక్షసానంద విధానాన్ని మార్చుకోవాలి.

# పట్టుదలతో అందరం కలిసి మహా జాతరను విజయవంతం చేశాం



పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, తదితరులు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క లు వన దేవతలను దర్శించుకున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్ద రాజు దేవతల గద్దెల చుట్టూ రాతి నిర్మాణాన్ని, ఆలయ చుట్టూ ప్రకారం , ప్రధాన ఆర్చిలను, ప్రహరీ సాండ్ స్టోన్ చిత్రాలను, చుట్టూ డ్రైనేజీ, మీడియా టవర్ లను, గద్దెల చుట్టూ ఉన్నా గ్రిల్స్ లను ఆలయ ఫ్లోరింగ్ ను కూలంకషంగా పరిశీలించారు. అనంతరం వాహనం లో జంపన్న వాగు, హరిత,ఊరట్టం, చిలకల గుట్ట, ఆర్ టి సి జంక్షన్ లను కూలంకషంగా పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత జిల్లా అధికారులతో , మేడారం జాతర అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాఖల వారిగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి నిత్యం భక్తులు వివిధ ప్రాంతాల నుండి చేరుకుంటున్నారని, సెలవు రోజులలో లక్షలాదిమంది భక్తులు అమ్మవార్ల దర్శన భాగ్యం కోసం చేరుకుంటున్నారని అన్నారు. మేడారం చేరుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని, ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఆలయ ప్రాంతంలో చేపట్టిన పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారులకు ఎట్టి పరిస్థితుల్లో బిల్లులు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక పట్టుదలతో ఈ జాతరను ఎన్నడు లేని విధంగా విజయవంతం చేయాలన్న సంకల్పంతో 251 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ప్రధాన ద్వారం తో పాటు గద్దెల ప్రాంతం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాట్లు చేశామని, 2 వందల సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా పనులు చేయడం జరిగిందని వివరించారు. మహా జాతరకు వచ్చిన భక్తులకు త్రాగునీరు ఇబ్బంది ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నివాస స్థలాలు ఏర్పాటు చేసి అధికారులు విజయవంతం చేశారని, ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించడం చెప్పుకోదగ్గ విషయమని అధికారులను అభినందించారు. జాతరకు ముందే 95 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, మిగతా ఐదు శాతం పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ప్రకారం ఆలయం పునర్నిర్మాణం చేయడం జరిగిందని, భవిష్యత్తు తరాలకు 200 సంవత్సరాల వరకు ఎంత మంది భక్తులు వచ్చిన వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కావాల్సిన వసతులను రోడ్ల విస్తరణ నివాసయోగ్యం ఇతర వసతులు కల్పించడం జరిగిందని, అమ్మవార్ల గద్దెలు, ఆలయ ప్రకారం, ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రపంచం మొత్తం జాతర వైపు చూసిందని పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా మిగిలిన పనులను త్వరలోనే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తిస్థాయిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం ప్రాంతంలో ఉన్న రెండు చెరువులను సుందరీకరించాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించే విధంగా చెక్ డాం ల నిర్మాణానికి ప్రణాళికల సిద్ధం చేయాలని, రహదారులకు ఇరువైపులా ప్లాంటేషన్ చేయాలని అన్నారు. భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలను గుర్తించి శాశ్వత ప్రతిపాదికన త్రాగునీరు మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాలని, జాతర సమయంలో దెబ్బతిన్న చిన్నచిన్న పనులను ఆలయ ఫ్లోరింగ్ డ్రైనేజీ వ్యవస్థ లోపాలను గుర్తించి వాటిని వెంటనే సరి చేయాలని ఆదేశించారు. అనంతరం మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా జాతర అనంతరం అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, జాతర అనంతరం కూడా అధికారులకు మరింత బాధ్యత పెరిగిందని మనసా వాచా కర్మణా మిగిలిన పనులను పూర్తి చేయాలని అన్నారు. మేడారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం ప్రజా ప్రభుత్వం రెండవ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయడం జరుగుతుందని దానిలో భాగంగా మేడారం ప్రాంతంలోని రెండు చెరువులను అభివృద్ధి చేయడం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మీడియా భవన్ వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జాతర విజయవంతంలో అధికారులు చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవార్ల శక్తిని గ్రహించి ప్రతి పని విషయంలో చొరవ చూపారని, ఏకంగా క్యాబినెట్ సమావేశం నిర్వహించి అమ్మవార్ల భక్తి చాటారని అన్నారు. నిత్యం తరలివస్తున్న భక్తులకు అసౌకర్యం ఏర్పడకుండా అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ 2026 మేడారం మహా జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని విజయవంతానికి కృషి చేసిన అధికారులు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. నాలుగు రోజులు పాటు జరిగిన మహా జాతరకు 1 కోటి 55 లక్షల మంది భక్తులు రావడం జరిగిందని, భవిష్యత్ తరాలకు 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఆలయం పునరుద్ధరణ చేయడం జరిగిందని భక్తుల రద్దీ కారణంగా మిగిలిన సూక్ష్మ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సూచన మేరకు జంపన్న వాగులో 365 రోజులు నీరు ఉండే విధంగా గోదావరి నది జలాలను జంపన్న వాగుకు మళ్ళించడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించడానికి రెండు నుంచి మూడు మీటర్ల ఎత్తు నీరు నిల్వ ఉండే విధంగా జంపన్న వాగుపై ఐదు చెక్ డాం ల నిర్మాణాలు చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, మేడారం ప్రాంతంలో ఉన్న రెండు చెరువులను సుందరీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న దేవాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ జాతర విజయవంతానికి తోడ్పడిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గార్లకు , కృషిచేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతర అనంతరం మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. జాతర నిర్వహణలో జరిగిన అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ & బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ , జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు మునిసిపాలిటీ చైర్మెన్ చింతనిప్పుల చంద్రకళ, ఈ ఓ వీరస్వామి, పూజారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

# చెంపదెబ్బ...గోడదెబ్బ !




దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి. ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

## మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

**- పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28( వెలుతురు):**
దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది. ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.


## తిరుపతి ఎస్వీ జూపార్క్‌కు అరుదైన వన్యప్రాణులు

**- పరస్పర మార్పిడితో జంతువుల రాక**




**తిరుపతి, ఫిబ్రవరి28(వెలుతురు):** తిరుపతి ఎస్వీ జూపార్కుకు త్వరలో అరుదైన వన్యప్రాణులు రానున్నాయి. విశాఖ జూపార్కు, హైదరాబాదు జూపార్కు, చెన్నైలోని క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు, గుజరాత్ రాష్ట్రం జాంనగర్‌లోని గ్రీన్స్ జువాజికల్ రెస్క్యూ అండ్ రిహాబిటేషన్ సెంటర్ నుంచి మొత్తం 61 వన్యప్రాణులు తిరుపతికి రానున్నాయి. పరస్పర వన్యప్రాణి మార్పిడి విధానం ద్వారా వీటిని తెప్పించనున్నట్లు ఇక్కడి జూ అధికారులు చెప్పారు. తిరుపతినుంచి గరియల్-2, ఇండినగ్ గౌడ్-2, జపనీస్ కోయల్ -4, మస్కోవి డెక్ -4, గే పిలికాన్ -2, వైటెఖ్ ఈబీస్ 2 హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్కుకు పంపిస్తారు. అక్కడినుంచి మగ్గర్ క్రోకోడైల్స్ -4, ఇండియన్ మౌస్ డీర్-6, రింగ్ నెక్కుడ్ పీసెంట్ -2, గో÷-డలెన్ పీసెంట్-2, సిల్వర్ పీసెంట్ -1, రెడ్ జంగిల్ ఫోవల్ -2, జంధ్యాకోనూరే 2 ఇక్కడికి రానున్నాయి. మద్రాస్ క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు నుంచి మొసళ్లు-5, ఉప్పునీటి మొసళ్లు 2, ఎల్లో అనకొండ-9 ఎస్వీ జూపార్కుకు రానున్నాయి. విశాఖలోని ఇందిరాగాంధీ జువాజికల్ పార్కు నుంచి ఒక తెల్లపుల్లి ఎస్వీ జూపార్కుకు రానుండగా ఇక్కడున్న తెల్లపులిని వారికి పంపిస్తారు. రెండు అడవికుక్కలు, ఒక తోడేలు, రెండు జింకలు, బూడిదరంగు అడవికోళ్లు రెండు విశాఖ జూకు పంపించనున్నారు. దానికి బదులుగా అక్కడి నుంచి ఒక తోడేలు, రెండు అడవికుక్కలు, రెండు అడవిపిల్లులు, రెండు నీల్‌గై, నాలుగు గ్రీన్ ఇగ్వనాలను తిరుపతి జూపార్కుకు అందజేయనున్నారు. జామ్‌నగర్‌కు తెల్లపులి ఒకటి, ఇండియన్ గౌర్ రెండు, బ్లాక్ బక్-10, సాంబార్-10, బార్కింగ్ డీర్-2, మస్క్వేడక్-2, జాగ్వర్ ఒకటి అందజేస్తారు. దీనికి బదులుగా జీబ్రాలు 4, బ్లాక్ పాంథర్ రెండు, జిరాఫీలు రెండు, జాగ్వార్లు రెండు, రెడ్ నెక్కుడు వాలాబీ నాలుగు తిరుపతి ఎస్వీ జూపార్కుకు అందజేస్తారు.


# నేల తల్లి కన్నీరు అన్నదాత ఆత్మఘోష



భారతదేశం వ్యవసాయ దేశం ఈ వాక్యం మన పాఠ్యపుస్తకాల్లో మొదటి పాఠం. తరగతి గదుల్లో గోడల మీద మెరిసే బొమ్మల్లో రైతు తలకు పగడాల చుట్టూ ముడివేసి, భుజాన నాగలి పట్టి, చిరునవ్వుతో కనిపిస్తాడు. జై జవాన్, జై కిసాన్" అనే నినాదం విన్నప్పుడు మన రక్తంలో ఒక తెలియని దేశభక్తి ఉరకలు వేస్తుంది. రైతు దేశానికి వెన్నెముక అని వేదికల మీద నాయకులు గొంతు చించుకుని ఉపన్యసిస్తుంటారు. కానీ, ఆ వెన్నెముక నేడు విరిగిపోతోంది. ఆ చిరునవ్వు వెనుక అప్పుల ఊబి ఉంది. ఆ పగడాల చుట్టూ ముడి కింద ఆత్మహత్యల ఆవేదన ఉంది. నేడు మన వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్నది కేవలం సంక్షోభం కాదు, ఇది ఒక అస్తిత్వ పోరాటం. గణాంకాల ప్రపంచంలోకి వెళ్తే మనకు విస్తుపోయే నిజాలు కనిపిస్తాయి. దేశ జనాభాలో దాదాపు 58 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదే ఆధారపడి బతుకుతున్నారు. అంటే సగం కంటే ఎక్కువ మంది ప్రజలకు అన్నం పెట్టేది, ఉపాధినిచ్చేది ఈ నల్లరేగడి మట్టే. కానీ, విచారకరమైన విషయం ఏమిటంటే, దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో (+ఖూ) వ్యవసాయ రంగం వాటా కేవలం 17 నుండి 18 శాతం మాత్రమే. అంటే మెజారిటీ ప్రజలు కష్టపడుతున్నా, వారికి దక్కే ఆదాయం మాత్రం అత్యల్పం.

ఒక రైతు తన పొలంలో విత్తనం వేసిన దగ్గర నుండి పంట చేతికి వచ్చే వరకు కనీసం ఆరు నెలల పాటు అహోరాత్రులు శ్రమిస్తాడు. ఎండకు ఎండి, వానకు తడిసి, రాత్రిపూట పాముకాట్లకు భయపడుతూ నీళ్లు పెట్టి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకువెళ్తే అక్కడ ఎదురయ్యే దృశ్యం గుండెను పిండేస్తుంది. తాను పండించిన వస్తువుకు తానే ధర నిర్ణయించుకోలేని దౌర్భాగ్య స్థితిలో నేటి రైతు ఉన్నాడు. దళారులు నిర్ణయించే ధరకే తలవంచి అమ్మాలి. పెట్టుబడికి పెట్టిన అప్పులు తీరవు, కనీసం కూలీల ఖర్చులు కూడా వెనక్కిరావు. జాతీయ నమూనా సర్వే నివేదికల ప్రకారం, దేశంలో ఒక సగటు రైతు కుటుంబం నెలసరి ఆదాయం కేవలం కె,426. నగరాల్లో ఒక సామాన్య కారు డ్రైవర్ సంపాదించే దానికంటే ఇది తక్కువ అంటే, మన వ్యవస్థలో లోపం ఎంత లోతుగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

గ్రామాల్లో ఒకప్పుడు సందడి ఉండేది. పచ్చని పొలాలు, ఎడ్లబండ్ల సవ్వడి వినిపించేది. కానీ నేడు పరిస్థితి మారింది. పల్లెటూళ్లలో ఏ తండ్రిని అడిగినా, నా కొడుకు పొలం బాట పట్టకూడదు, చదువుకుని నగరానికి వెళ్లి ఏదో ఒక ఉద్యోగం చేసుకోవాలి అని ఆవేదనగా చెబుతున్నాడు. ఎందుకు ఈ పరిస్థితి? కష్టం ఎక్కువ, ప్రతిఫలం సున్నా అయినప్పుడు ఏ యువకుడు నాగలి పట్టడానికి ఇష్టపడతాడు? 2011 నుండి 2021 మధ్య కాలంలో దాదాపు 40 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ వృత్తిని వదిలేశారు. గ్రామాల్లో పది కుటుంబాలు ఉంటే, అందులో ఆరు కుటుంబాల పిల్లలు నగరాల్లో సెక్యూరిటీ గార్డులుగానో, డెలివరీ బాయ్స్‌గానో స్థిరపడుతున్నారు. సాగు భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుతున్నాయి. పచ్చని పొలాల మధ్య సిమెంటు దిమ్మెలు వెలుస్తున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే, 2050 నాటికి భారతదేశం పక్క దేశాల నుండి బియ్యం, గోధుమలు దిగుమతి చేసుకోవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ఆహార భద్రత దెబ్బతింటే అది కేవలం ఆర్థిక సమస్య కాదు, దేశ సార్వభౌమాధికారానికే ముప్పు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (చీజ=దీ) నివేదికలు చదువుతుంటే రక్తం కళ్ళజూడాల్సి వస్తుంది. ఏటా మన దేశంలో 10,000 నుండి 12,000 మంది రైతులు ప్రాణాలు తీసుకుంటున్నారు. మహారాష్ట్ర లోని విదర్భ నుండి మన తెలుగు రాష్ట్రాల వరకు ఈ మరణ మృదంగం వినిపిస్తూనే ఉంది. ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడంటే, అది ఒక వ్యక్తి మరణం కాదు.ఒక వ్యవస్థ ఓడిపోవడం. అప్పుల బాధ, పంట నష్టం, కుటుంబ భారం మోయలేక ఆ అన్నదాత ఉరితాడుకు వేలాడుతున్నాడు. ఆ తర్వాత ఆ కుటుంబం అనాథగా మారుతోంది. భార్యలు కూలి పనులకు వెళ్తున్నారు, పిల్లల చదువులు అర్థంతరంగా ఆగిపోతున్నాయి. ఈ విషాదాన్ని కేవలం అంకెలుగా చూడటం మన పాలకుల అసమర్థతే. సమస్యలు తెలుసు, ఆవేదన ఉంది. మరి పరిష్కారం ఎక్కడ? కేవలం సానుభూతి చూపిస్తే రైతు కడుపు నిండదు. దీనికి సమగ్రమైన, విప్లవాత్మకమైన మార్పులు అవసరం.ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం ఒక ఎత్తయితే, అది క్షేత్రస్థాయిలో రైతుకు అందడం మరో ఎత్తు. ఏ పంటకైనా మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేయడం నేరంగా పరిగణించే చట్టం రావాలి.2. వడ్డీ వ్యాపారుల కోరల నుండి రైతులను కాపాడాలి. బ్యాంకులు రైతులకు షూరిటీలు అడగకుండా, సులభంగా రుణాలు అందించాలి. ఇన్సూరెన్స్ విధానాలు పారదర్శకంగా ఉండాలి.దేశంలో సగానికి పైగా భూమి వానదేవుడి కరుణ కోసమే వేచి చూస్తుంది. డ్రిప్ ఇరిగేషన్, ప్రాజెక్టుల పూర్తి, చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలు యుద్ధ ప్రాతిపదికన జరగాలి.



ఇజ్రాయెల్ వంటి దేశాలు ఎడారిని నందనవనంగా మారుస్తుంటే, మనం ఇంకా పురాతన పద్ధతుల్లోనే ఉన్నాం. డ్రోన్లు, ఏఐ (ూ×), సాయిల్ టెస్టింగ్ వంటి టెక్నాలజీలు సామాన్య రైతుకు అందుబాటులోకి రావాలి.మన దేశంలో 86 శాతం మంది రైతులు రెండు ఎకరాల కంటే తక్కువ భూమి ఉన్నవారే. వీరు విడివిడిగా ఉంటే మార్కెట్‌లో దళారులను ఎదుర్కోలేరు. అందుకే రైతులందరూ సంఘాలుగా ఏర్పడాలి. సమిష్టిగా ఎరువులు కొనడం, సమిష్టిగా పంటను విక్రయించడం ద్వారా బేరసారాలు చేసే శక్తి పెరుగుతుంది. సామూహిక వ్యవసాయం (జశీఎఎబఅఱఎ ఖీబతీఎఱఅస్త్ర) భవిష్యత్తులో మనకు మార్గదర్శకం కావాలి. ప్రపంచ అగ్రరాజ్యాలైన అమెరికా, చైనా తమ దేశ రైతుల కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను రాయితీలుగా ఇస్తాయి. ఎందుకంటే వారికి తెలుసు సరిహద్దుల్లో సైన్యం ఎంత ముఖ్యమో, పొలాల్లో రైతు అంతకంటే ముఖ్యమని. తుపాకీ లేకపోయినా ఒక యుద్ధాన్ని కొన్ని రోజులు వాయిదా వేయవచ్చు కానీ, అన్నం లేకపోతే దేశం అంతర్గతంగా కుప్పకూలిపోతుంది. యుద్ధ సమయంలో ఆయుధాల కంటే అన్నమే బలమైన శక్తి.ఒకప్పుడు మనం ఆహారం కోసం ఇతర దేశాల మీద ఆధారపడ్డాం. హరిత విప్లవం ద్వారా స్వయం సమృద్ధి సాధించాం. కానీ ఆ విజయం శాశ్వతం కాదు. నేటి సంక్షోభం రేపటి ఆకలికి సంకేతం. రైతును గౌరవించని సమాజం, రైతును ఆదుకోని ప్రభుత్వం ఎంతో కాలం మనుగడ సాగించలేవు. రైతు కన్నీరు చిందించడం అంటే దేశం రక్తం చిందించడం లాంటిదే. పార్లమెంట్ లో కూర్చునే ప్రజా ప్రతినిధుల నుండి, ఏసీ గదుల్లో పని చేసే ఐఏఎస్ అధికారుల వరకు అందరి బాధ్యత ఇది. వ్యవసాయానికి గిట్టుబాటు ధర, రైతులకు సామాజిక గౌరవం, ఆధునిక సాంకేతికత, సులభమైన మార్కెట్ వసతులు ఈ నాలుగు స్తంభాల మీద వ్యవసాయాన్ని నిలబెట్టాలి.రైతు కళ్లలో వెలుగు కనిపించిన రోజే దేశం నిజమైన ప్రగతి పథంలో పయనిస్తున్నట్లు లెక్క. నాగలి పట్టిన చేతుల్లోనే దేశపు గతి ఉంది. ఆ చేతులకు బలం చేకూర్చడం మనందరి కనీస ధర్మం. పంట పొలాలు పాడుపడక ముందే, అన్నదాత ఉసురు తగలకముందే మనం మేల్కొందాం. రైతును కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## మార్చి 2న తెలంగాణకు వస్తున్న రాహుల్ గాంధీ గారు బీసీల సమస్యలు పరిష్కరించండి

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**

వికారాబాద్ లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జిల్లాల అధ్యక్షుల ముగింపు సమావేశానికి మార్చి 2న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారు వస్తున్న సందర్భంగా బీసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు.మీరేమో సామాజిక న్యాయమని చెప్పి జనాభాలో ఎవరు ఎంత శాతం మంది ఉన్నారో వారికి అంత శాతం పదవులు న్యాయం తగ్గాలని రాజ్యాంగం చేతపూని దేశమంతా తిరుగుతుంటే దానికి భిన్నంగా తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి అన్ని పదవులు కట్టబెడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీలను నిర్లక్ష్యం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం నుంచి ఖాళీ అయ్యే రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి బీసీలకు ఇవ్వాలని అలాగే త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం ప్రాధాన్యత గల పదవులు ఇవ్వాలని రాహుల్ గాంధీ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు యర్రబెల్లి దుర్గయ్య దోనేటి శేఖర్ మల్లికంటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత శక్తి సామర్థ్యాలు మేథోసంపత్తి దేశ ప్రగతికి పునాదులు కావాలి

**- డాక్టర్ బాబురావు(రిటైర్డ్ అడిషనల్ డీజీపీ)**




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**

యువత శక్తి సామర్థ్యాలు మేథో సంపత్తి సమాజ పురోభివృద్ధికి ఉపయోగపడాలని రిటైర్డ్ అడిషినల్ డీజీపీ డాక్టర్ బాబురావు అన్నారు. పద్మారావునగర్ లో శనివారం ఏర్పాటు చేసిన ముషీరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ లోకో, రన్ పోస్టర్ , క్రీడాకారుల టీషర్ట్సు ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో 65శాతం కంటే ఎక్కువగా యువత ఉన్నారని ఈ యువశక్తిని సరైన మార్గంలో నడిస్తే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. మత్తు పదార్థాల ప్రభావం, ఆరోగ్య సమస్యలు, నిరుద్యోగం ఇతరత్రా సాధక బాధలతో యువత మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యతో పాటు యువత క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ముషీరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అభిషేక్, కార్యదర్శి కె. యశ్వంత కుమార్, వంశీ క్రిష్ణ, డాక్టర్ అశోక్, డాక్టర్ సురేష్ పులుగుజ్జు తదితరులు మాట్లాడుతూ ముషీరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ యువతను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడటంతో పాటు వారి ప్రతిభ పాతవాలను వెలికి తీసి సమాజానికి అత్యుత్తమ పౌరులను అందడానికి కృషి చేస్తామన్నారు. ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి గల యువతను తయారు చేయడమే లక్ష్యంగా ముషీరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ ఆ దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు క్రీడాంశాల్లో చక్కటి ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.



శనివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామానుగౌడ్ డివిజన్ లోని చంద్ర నగర్ లో పాత కమ్యూనిటీ హాల్ తీసి నూతనంగా నిర్మాణం చేస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు బస్తీ కమిటీ సభ్యులు మరియు బస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**

## ఏసీబీ దాడులు కీసర పీఎస్‌లో హోంగార్డ్ అరెస్ట్ రూ.35 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ నగేష్






**కీసర, ఫిబ్రవరి 28 (వెలుతురు):**

మేడ్చల్ జిల్లాలోని కీసర పోలీస్ స్టేషన్‌లో శనివారం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి హోంగార్డ్ నగేష్‌ను లంచం స్వీకరిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు.మృతుడు తోటకూర మహేష్‌కు సంబంధించిన పోస్ట్‌మార్టం నివేదిక అందించాలంటే మొదట రూ.2 లక్షలు ఇవ్వాలని నగేష్ డిమాండ్ చేసినట్లు మృతుడి మేనల్లుడు శరత్ ఆరోపించారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌ను త్వరగా తెప్పించాలంటే డబ్బులు అవసరమని, ఇందు కోసం గాంధీ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ సందీప్ పేరు చెప్పి నమ్మబలికినట్లు తెలిపారు. నాలుగు నెలలు గడిచినా నివేదిక అందకపోవడంతో చివరకు రూ.40 వేలుకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. మొదట విడతగా రూ.5 వేలు తీసుకున్న నగేష్, రెండో విడతగా రూ.35 వేలు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఉచ్చుపట్టి పట్టుకున్నట్లు తెలిసింది. మృతుడి కుటుంబ సభ్యులు నాలుగు నెలలుగా పోస్ట్‌మార్టం రిపోర్ట్ కోసం తిరుగుతున్నప్పటికీ అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నగేష్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం రేపింది.

## వనస్థలిపురంలో ఘనంగా సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**- ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**- తొలి 'ఫియర్ ఫ్రీ' సర్టిఫికెట్ పొందిన హాస్పిటల్ సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్**

**- ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీ రెడ్డి**



**ఎల్బీనగర్ వెలుతురు ఫిబ్రవరి 28:**

వనస్థలిపురం పనామా చౌరస్తా దగ్గర లో నూతనంగా ఏర్పాటు చేసిన సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ కి ముఖ్య అతిథిగా చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి, ఎల్బీ. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిలు హాజరై ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీ రెడ్డి , కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంధ్య రెడ్డిలతో కలిసి శనివారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ లోని ఆధునిక సాంకేతిక పరికరాలను, ల్యాబ్ ను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎల్బీ.నగర్ నియోజకవర్గంలో మొదటి సారిగా వనస్థలిపురం ఏరియా లో జంతువుల ఆరోగ్య పరిరక్షణ కోసం పెట్ హాస్పిటల్ ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు . జంతువులను కూడా ప్రేమతో చూసుకుంటూ వాటికి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. పెంపుడు జంతువులు కూడా మన కుటుంబ సభ్యులే అని, వాటి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఎల్బీనగర్ పరిసర ప్రాంత జంతు ప్రేమికులకు ఇది ఒక శుభవార్తగా భావించవచ్చని తెలిపారు . అనంతరం చైర్మన్ శ్రీ రెడ్డి, ఎండి సంధ్య రెడ్డి లు మాట్లాడుతూ.. వనస్థలిపురం విజయవాడ హైవే రోడ్డుకి తమ యొక్క 3వ బ్రాంచ్ ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మొదట బ్రాంచ్ జూబ్లీహిల్స్ లో, 2వ బ్రాంచ్ ను కొంపల్లి లో ఏర్పాటు చేసి వేల పెంపుడు జంతువులకు చికిత్స అందించామని తెలిపారు. తమ హాస్పిటల్ లో ఆధునిక సాంకేతిక పరికరాలతో కూడిన సాధారణ ఆరోగ్య పరీక్షలు టీకాలు, శస్త్ర చికిత్సలు, మల్టీ స్పెషాలిటీ 24 గంటల సేవలు, డి వార్నింగ్, పెట్ గ్రోమింగ్ ల్యాబ్ టెస్టులు వంటి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన వెటర్నరీ డాక్టర్లు శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. పెంపుడు జంతువులను కుటుంబ సభ్యుల చూసుకునే వారికి ఈ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జంతువులకు చికిత్స అందించే విధానానికి గుర్తింపుగా భారతదేశంలో తొలి "ఫియర్ ఫ్రీ" సర్టిఫికెట్ పొందిన పెట్ హాస్పిటల్ గా సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ మాజీ ఎంపిపి జిల్లెల కృష్ణా రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్, జక్కిడి రఘు వీర్ రెడ్డి, ముద్ద పవన్, రవి ముదిరాజ్, ముద్ద కళ్యాణ్, యదాశంకర్, స్థానిక ప్రజలు, జంతు ప్రేమికులు పాల్గొని హాస్పిటల్ సేవలును వీక్షించారు

## నారాయణ విద్యాసంస్థలు హయత్ నగర్ బ్రాంచ్ లో సైన్స్ ఎక్స్పో







**హయత్ నగర్ వెలుతురు ఫిబ్రవరి 28:**

శనివారం రోజున హయత్ నగర్ నారాయణ పాఠశాలలో సైన్స్ ఎక్స్పో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాలామంది విద్యార్థులు తమ ప్రతిభను వివిధ రంగాలలో అనగా:- చంద్రయాన్ మోడల్ చాలామందిని ఆకట్టుకుంది. అదేవిధంగా రక్త పరీక్షలు, ఆధునిక వ్యవసాయం, ఆధునిక టెక్నాలజీతో ఫైర్ ఆర్పడము ,భూకంపం నుంచి ఎలా కాపాడుకోవాలో తెలియజేస్తూ ఇంకా చాలా నమూనాలతో పిల్లలు అందరిని ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ ,లక్ష్మీనారాయణలు పాల్గొని విద్యార్థుల ప్రతిభను చూసి మెచ్చుకున్నారు రాబోయే తరానికి బావి భారత పౌరులుగా మీరు మన భారతదేశానికి సేవలు అందించాలని వారికి సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను కనపర్చాలని సూచించారు, నారాయణ స్కూల్ విద్యాసంస్థలు పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వారిని ప్రతిభను గుర్తిస్తున్నందుకు విద్య సంస్థల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి ఏజీఎం రవీంద్రబాబు ప్రిన్సిపల్స్ లావణ్య మానస డీన్ శ్రీనివాస్ మంజుల తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు వెలుగునిచ్చిన గౌతమ్ మోడల్ స్కూల్ ఎగ్జిబిషన్





**కాప్రా, ఫిబ్రవరి 28 (వెలుతురు ప్రతినిధి):**

కుషాయిగూడలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన వార్షిక ఎగ్జిబిషన్ కార్యక్రమం ఘనవిజయంగా జరిగింది. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, వినూత్న ఆలోచనలకు అద్దం పట్టేలా ఈ ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనంతో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించి వారి ప్రతిభను అభినందించారు. పాఠశాల డీన్ పద్మజ, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి విద్యార్థుల ప్రతిభను వివరించగా, సైన్స్, గణితం, సామాజిక శాస్త్రాలు తదితర విభాగాల్లో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. సృజనాత్మక ఆలోచనలతో రూపొందించిన ప్రాజెక్టులు విద్యార్థుల పరిశోధనా దృక్పథాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మి మరియు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారి సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించిన ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## గాంధీనగర్ అభివృద్ధికి మరో అడుగు రూ.50 లక్షల ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమిపూజ





**కాప్రా, ఫిబ్రవరి 28 వెలుతురు:**

కాప్రా డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో రూ.50 లక్షల నిధులతో నిర్మించనున్న ఫంక్షన్ హాల్ పనులకు శనివారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీ స్వర్ణ రాజు శివమణి, మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ విఠల్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే కాప్రా డివిజన్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని, ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే దానికి నిదర్శనమని తెలిపారు. గాంధీనగర్‌లో నిర్మించబడనున్న ఈ ఫంక్షన్ హాల్ స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని చెప్పారు.మాజీ కార్పొరేటర్ శ్రీ స్వర్ణ రాజు శివమణి కాప్రా డివిజన్ అభివృద్ధికి విశిష్ట సేవలు అందించారని నేతలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొబ్బనూరి నాగశేషు, ఏఎంసి మాజీ డైరెక్టర్ శ్రీ కొబ్బనూరి నాగరాజు, లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు శ్రీ బి. శివరామకృష్ణ, సీపీఎం నాయకుడు శ్రీ కురునెల్లి వెంకట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి. పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి, జి. సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, రిజ్వాన్ ఖాన్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి. అరుణ్ కిరణ్, మనోజ్ కుమార్, దయాకర్, విజయ్, కన్నా, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఎన్. మహేష్, బి. మోహన్, గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## వనపర్తి ఎస్సీ-ఏ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ HWO బదిలీ వివాదం

**- జి.సి. రాజు అక్రమ బదిలీ రద్దు చేసి సస్పెండ్ చేయాలి - పిడిఎస్‌యు డిమాండ్**



**వనపర్తి, వెలుతురు ఫిబ్రవరి 28:**

వనపర్తి ఎస్సీ-ఏ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి.సి. రాజు అక్రమ బదిలీని తక్షణమే రద్దు చేసి, ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. గణేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కే. గణేష్ మాట్లాడుతూ, జి.సి. రాజు గత సంవత్సరం జూలై 20, 2024న రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వనపర్తి ఎస్సీ బాయ్స్ హాస్టల్ నుంచి ఘన్పూర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌కు బదిలీ అయ్యారని తెలిపారు. అయితే కేవలం ఏడు నెలలకే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించి మళ్లీ వనపర్తి హాస్టల్‌కు బదిలీ అయ్యారని ఆరోపించారు. ఈ బదిలీపై ప్రశ్నించినందుకు విద్యార్థి సంఘంపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. జి.సి. రాజు ఎస్సీ-బీ హాస్టల్‌లో సుమారు 11 సంవత్సరాలు హెచ్‌డబ్ల్యూవోగా పనిచేసినా విద్యార్థులకు న్యాయం చేయలేదని, అనంతరం ఎస్సీ-ఏ మరియు ఎస్సీ-బీ కాలేజ్ హాస్టళ్లకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తూ లక్షల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల నిర్వహించిన షెడ్యూల్ కాస్ట్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేదని, మధ్యాహ్నం ఒక గంటకు ఇవ్వాల్సిన భోజనాన్ని సాయంత్రం 3.30 గంటలకు పెట్టడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ఇతర వార్డెన్లు ప్రశ్నించగా "నేను టీఎన్జీవో సెక్రటరీ, నా ఇష్టం వచ్చినట్లు చేస్తాను" అంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇలాంటి వ్యవహారంతో విద్యార్థులు నష్టపోతున్నారని, వెంటనే జి.సి. రాజుపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. పవన్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కే. వంశీ తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

నల్గొండ వెలుతురు

# చోళ్లేటి శివ కుమార్ పుట్టినరోజున అన్నదానం



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 28:**
చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన చోళ్లేటి శివకుమార్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. నిత్యం ఉచిత భోజనం అందిస్తున్న మనం స్వచ్ఛంద సంస్థలో 501వ రోజు సందర్భంగా నిరుపేదలు, నిస్సహాయులు, బిక్షాటన చేసేవారు మరియు బాటసారులకు అన్నదానం చేశారు. ఇప్పటికే మనం సంస్థలో ఏడోసారి అన్నదానం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా చోళ్లేటి శివకుమార్ మాట్లాడుతూ తన జీవితంలోని ప్రతి ముఖ్యమైన రోజును నిరుపేదల ఆకలి తీర్చడానికే అంకితం చేయాలని భావిస్తున్నానని చెప్పారు. ఈ సృష్టిలో ఆకలికంటే పెద్ద లోటు మరొకటి లేదని నమ్మే కుటుంబం తమదని, ఆకలితో ఎవరూ బాధపడకూడదని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు చోళ్లేటి బిక్షపతి, రాజేశ్వరి, అన్నవదిన చోళ్లేటి సాయిరాం దంపతులు, కుమారులు దేవాన్ష్, రుద్విక్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ యుపిఎస్ బండ కొత్తపల్లిలో స్వపరిపాలన పాలన దినోత్సవం



**గుండాల, ఫిబ్రవరి 28:(వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ఎంపీయుపీఎస్ బండ కొత్తపల్లి పాఠశాలలో సపరిపాలన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలోపాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు ఎర్ర సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో . మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత లక్ష్యం కోసం ప్రతి వ్యక్తి జీవితంలో గురువు అత్యంత ముఖ్యమైన పాత్రను పోషిస్తాడని మంచి చెడులను యోచించి జీవితంలో అత్యున్నత స్థాయికి చేరడానికి ఒక స్పష్టమైన మార్గాన్ని గురువు చూపిస్తాడని తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయినిగా మొదటి బహుమతి కోలా ప్రత్యూష. రెండవ బహుమతి గోపాల్ దాస్ శివ. గెలుపొందడం జరిగింది ,ఎమ్మెల్యే గా వేణు. డీఈఓ గా మోక్షజ్ఞ .ఎంఈఓ గా అభిలాష్. మరియు ప్రధానోపాధ్యాయులుగా యశ్వంత్ ( ఆరవ తరగతి) లు ఆక్ట్ చేశారు. ఉపాధ్యాయులుగా నితీష లక్ష్మీప్రసన్న. మైత్రి. నిహారిక. శివ. మౌనిక. ఉదయ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఉషశ్రీ. శ్రీధర్. తిరుపతి. మౌనిక.తదితరులు పాల్గొన్నారు.

# అవురవాణి చెరువును నింపాలి

## - సామాజిక ఉద్యమకారుడు ముప్పిడి మారయ్య



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 28:**
నార్కట్పల్లి మండలం అప్పాజీపేట, అవురవాణి గ్రామాల రైతులతో శనివారం సామాజిక ఉద్యమకారుడు ముప్పిడి మారయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ అవురవాణి చెరువుకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు అవురవాణి చెరువును సగం నింపి, ఎన్నికల అనంతరం పూర్తిగా నింపుతామని హామీ ఇచ్చిన అభ్యర్థులు ప్రస్తుతం ఆ హామీలను విస్మరించారని ఆయన విమర్శించారు. చెరువులు ఎండిపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఈ సమస్యపై నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకుని రైతులకు న్యాయం చేయాలని ముప్పిడి మారయ్య విజ్ఞప్తి చేశారు. ఉదయ సముద్రం చెరువు నిండినా అవురవాణి, అప్పాజీపేట చెరువులు మాత్రం ఎండిపోవడంతో బోర్లు కూడా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. మొదట చెరువులో సగం నీరు నింపినప్పుడు రైతులు ఆశతో ఐదు ఎకరాల వరకు నాట్లు వేశారని, ప్రస్తుతం నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని వివరించారు. గ్రామాల్లో గెలిచినవారు, ఓడినవారు అన్న తేడా లేకుండా అందరూ రైతుల సంక్షేమం కోసం పనిచేయాలని, వెంటనే చెరువులను నింపాలని ఆయన కోరారు. సోమవారం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని ముప్పిడి మారయ్య తెలిపారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28:**
స్థానిక రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతిఏటా ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, సైన్స్ మన దైనందిన జీవితంలో విడదీయరాని భాగమైందని, శాస్త్రీయ అభివృద్ధి వల్ల నేడు అనేక సౌకర్యాలను మనం అనుభవిస్తున్నామని తెలిపారు. భారతదేశానికి చెందిన గొప్ప శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించగా,విభాగాధిపతి డాక్టర్ జె. చిన్నబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని "వికసిత్ భారత్ దిశగా విజ్ఞాన శాస్త్రంలో మహిళలు" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైన్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస మరియు చిత్ర ప్రదర్శన పోటీలు నిర్వహించగా, ఈ పోటీలకు డాక్టర్ జి. సునీత, అనితలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. డాక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ రాచమల్ల శ్రీను, రవి, అమరేందర్, నరేష్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులు ప్రదానం చేశారు.

# ఐలన్న... హాట్సాఫ్...

- రాట్నంపై నూలు వడికిన ప్రభుత్వ విప్
- చీపురు చేత పట్టి పరిసరాలను శుభ్రం చేసిన బీర్ల
- మట్టి తట్ట ఎత్తి ఉపాధి కూలీలకు భరోసా ఇచ్చిన ఆలేరు ఎమ్మెల్యే
- డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరంలో వినూత్న రీతిలో ముందుకు సాగుతున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- నాయకులు , కార్యకర్తల్లో జోష్ నింపుతున్న బీర్ల
- గరీబోళ్ల లీడర్ బీర్ల ఐలయ్య అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్న ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ క్యాడర్





**యాదగిరిగుట్ట , వెలుతురు ( ఫిబ్రవరి 28 )**
వికారాబాద్ లో నిర్వహిస్తున్న డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరంలో ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తనదైన శైలిలో వినూత్న రీతిలో పనులు చేస్తూ ముందుకు సాగుతున్నారు. రాట్నంపై నూలు వడికి స్వదేశీ వస్త్రాల ప్రాధాన్యతపై వివరించారు. నేతన్నలకు మనమంతా భరోసా ఇవ్వాలంటూ సూచించారు. మహాత్మా గాంధీ చూపిన బాటలో అందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శిక్షణ శిబిరాల ఆవరణలో చేతిలో చీపురు పట్టి పరిసరాలు పరిశుభ్రం చేసి చెత్తాచెదారం తొలగించారు. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత ప్రాధాన్యతను తెలియజేశారు. ఉపాధి కూలీలతో కలిసి పలుగు పార చేత పట్టి పనులు మొదలుపెట్టారు . మట్టిని తవ్వి తట్టలో ఎత్తి నెత్తిన పెట్టుకొని ఉపాధి కూలీలతో కలిసి పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని ఇది సరైనది కాదని అన్నారు. ఉపాధి కూలీలకు అన్యాయం జరిగితే సహించబోమని అన్నారు. ఉపాధి పనుల పేరు మార్చడం కాదని , కూలీల బతుకుల్లో మార్పు తీసుకువచ్చేలా కేంద్రం కృషి చేయాలని అన్నారు ఇలా ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తనదైన శైలిలో ముందుకు సాగుతూ, సామాన్యులు కూలీలతో కలిసి పనులు నిర్వహిస్తూ అందరిని ఆకర్షిస్తున్నారు. దీంతో ఆలేరు కాంగ్రెస్ కేడర్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. లీడర్ ఉంటే బీర్ల ఐలయ్యేనని తమ నాయకుడు గరీబోళ్ల లీడర్ అని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఏకైక బీసీ ఎమ్మెల్యేగా గెలుపొందిన బీర్ల ఐలయ్య అట్టడుగు బలహీన వర్గాల ప్రతినిధి అని పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు . మరి కొద్ది రోజుల్లో డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరాన్ని ముగించుకొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియోజకవర్గానికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు



కార్యకర్తలు పెద్ద ఎత్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**ఐలన్న ....హాట్సాఫ్.....**

రాట్నంపై నూలు వడికి ...
నేతన్నలకు ధైర్యమిస్తివి...
చీపురు చేతపట్టి ...
పరిసరాల పరిశుభ్రత ముఖ్యమంటివి
పలుగు పార పట్టి...
ఉపాధి కూలీలకు ఊతమిస్తివి...
మట్టి తట్ట నెత్తిన పెట్టుకొని
నేనూ మట్టి మనిషినేనని ధైర్యమిస్తివి..
తలపాగా చుట్టి
రైతు బిడ్డనని చాటి చెప్పితివి..
పేదోడి ఇంట్లో పప్పన్నం అంటే
నాకు పరమాన్నం అంటూ సంబరపడితివి
లీడర్ అంటే నీవే...
క్యాడర్ కు ఉత్సాహం ఇచ్చేది నీ చిరునవ్వే...



**పుట్ట హనుమంత్**
( సీనియర్ జర్నలిస్ట్ )

# తరగతి గదిలోనే భావి భారత శాస్త్రవేత్తలకు పునాదులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28:**





తరగతి గదులలోనే భావి భారత శాస్త్రవేత్తలకు పునాదులు వేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖానమ్ అన్నారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖానమ్, గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో నిండుకున్న నేటి విజ్ఞానానికి భారతీయ విజ్ఞానమే మూలాధారం అని కొనియాడారు. నేటి విద్యార్థులే రేపటి తరానికి విజ్ఞానవేత్తలు అని, విద్యార్థులు సృజనాత్మకతను శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తి ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ అంశాలకు సంబంధించిన ప్రయోగాలను తిలకించి వాటిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోట్ రమేష్, పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి, డైరెక్టర్ జెల్ల వెంకటేష్, సైన్స్ ఉపాధ్యాయులు మురళి, మల్లేష్, శ్రావణి, ఎస్ ఉమారాణి, ఏ. మమత, శ్వేత, ఉపాధ్యాయులు రషీద్, ఆలీం, బి. ఉమారాణి, మహాలక్ష్మి, కె లావణ్య, పునందాస్, కల్పన, వినోద, మాధవి, విజయలక్ష్మి, సంధ్య కరుణ, శైలజ, అనూష, ఫరియా, టి. లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ కు ఆహ్వాన పత్రిక అందజేత



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28:**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన కార్పొరేటర్లు, చైర్మన్,వైస్ చైర్మన్,మేయర్ లకు మార్చి 15న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కప్పల(పరిటాల)రవి తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమానికి హాజరుకావాలని బిజెపి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో పంజాల శ్రవణ్ గౌడ్, బోయపల్లి లింగస్వామి గౌడ్,కొంపల్లి శ్రీనివాస్ గౌడ్,పంతంగి వెంకన్న గౌడ్, పంజాల లోకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు





**మోత్కూర్, ఫిబ్రవరి 28,(వెలుతురు న్యూస్ ):**
మోత్కూర్ మున్సిపాలిటీలో శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూర్ యూనిట్ కార్యవర్గం పక్షాన పెన్షనర్స్ భవనము నందు ప్రతినెలా జరుపుకునే సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఫిబ్రవరి నెలలో పుట్టినరోజు గల సభ్యులందరు కలిసి భావోద్వేగంతో,సంతోషకరంగా జన్మదిన వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా మోత్కూర్ మున్సిపాలిటీకి చైర్ పర్సన్ గా ఎన్నికైన శ్రీమతి గడ్డం స్వప్న సోమ నరసయ్య గారిని, వైస్ చైర్మన్ శ్రీ పల్లెర్ల వెంకన్న గారిని మరియు 8వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు ఉద్యోగులుగా ఉన్నప్పుడు సమాజానికి ఎంతో సేవ చేశారని రిటైర్డ్ అయ్యాక వారి విలువైన సూచనలు, సలహాలు సమాజానికి అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు బి. యాదిరెడ్డి కార్యదర్శి ఎ. వల్లభాయి, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. అవిలిమల్లు, జిల్లా కార్యదర్శి ఎం. అంజయ్య, సహా అధ్యక్షులు జి. రాజా బోసు, ఉపాధ్యక్షులు టి. మనోహరాచారి, ఎస్. యాదగిరి లక్ష్మి, కార్యదర్శులు బి. రామ్ రెడ్డి, బి. వెంకటేశ్వర్లు, కోశాధికారి వి. యాదగిరి పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ఎంపీని కలిసిన వెదిరె బ్రదర్స్



**మునుగోడు, ఫిబ్రవరి 28 ( వెలుతురు):**
భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ వెదిరె విజేందర్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.వారి విజ్ఞప్తికి స్పందించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన స్వంత నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి విడుదల చేయించారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ఎంపీకి వెదిరె బ్రదర్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బడా బాబులు ఆక్రమించుకున్న భూములు ప్రభుత్వానికి కనిపించవా

- పేదల ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా
- ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులందరికి న్యాయం చెయ్యా -సిపిఎం



**మోత్కూర్, ఫిబ్రవరి 28,(వెలుతురు న్యూస్ ):**
భూదాన్ ఇండ్ల కూల్చివేత సందర్భంలో ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా వారి సామానులు కూడ తీసుకోనివ్వకుండా నిరుపేదల ఇండ్లను కూల్చి వారిని గెంటివేయడం అన్యాయమని, తక్షణం ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున మోత్కూర్ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో ఉన్న భూదాన్ భూముల్లో 10 సంవత్సరాల నుండి పట్టాలు పొంది 600 మంది నిరుపేదలు ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని, వారి అందరి ఇండ్లను కూల్చివేయడం వల్ల వారు రోడ్డున పడ్డారని, విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలు కూడ రాయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. 2014 నుండి బడా బాబుల భూములను క్రమబద్ధికరణ చేస్తున్న ప్రభుత్వం, పేదల ఇండ్లను ఎందుకు క్రమబద్ధికరించలేదని ప్రశ్నించారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో 32 ఎకరాల్లో నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చి రూ 250 కోట్ల ఆస్తిని స్వాధీనం చేసుకున్నామని గొప్పలు చెపుతున్నా, మిగతా 30 ఎకరాల స్థలం ఏమైందో నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని అక్కడ నిరుపేదల ఇండ్లను కూల్చామని చెపుతున్న ప్రభుత్వం, మిగతా వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. నిరుపేదలు కూలిపనులు చేసుకొని అప్పులు తెచ్చి, నిలువ నీడకోసం నిర్మించున్న వారి ఇండ్లను కూల్చివేసి ఏదో ఘనకార్యం చేసినట్టు ప్రభుత్వ ఆస్తిని కాపాడామని చెప్పడం సరికాదని అన్నారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల నిర్వాసితులైన పేదలు సర్వం కోల్పోయి తినడానికి తిండికూడ దొరుకక అల్లాడుతున్నారని, వారికి తక్షణ సాయంగా లక్ష రూపాయలు అందించడంతో పాటు, ఇండ్లు కోల్పోయిన ప్రతిఒక్కరికి ఇంటి స్థలంతో పాటు, ఇండ్లు నిర్మించివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వెలుతురు

# విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**- పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి**

**- రెయిన్బో పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్**



**కూకట్ పల్లి ఫిబ్రవరి 28 వెలుతురు:** సైన్సె ఫెయిర్ లో విద్యార్థులు చేపట్టిన వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలు అభినందనీయమని పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. బస్తీ లోని రెయిన్బో హై స్కూల్ లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనను తిలకించిన చంద్రారెడ్డి సైన్స్ ఫెయిర్ లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న వైజ్ఞానిక నైపుణ్యాలను వెలికి తీసే ఆస్కారం ఉందన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణిస్తూ తల్లిదండ్రులకు, గురువులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడంతో పాటుగా దేశానికి ఉపయోగపడేలా తయారు కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో నేతలు వెంకటేష్, వనం ఆంజనేయులు, కనకా రెడ్డి, శంకర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగంపై కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం




**కూకట్ పల్లి ఫిబ్రవరి 28 వెలుతురు:**
రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణ నష్టం నివారించడం లక్ష్యంగా కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అరైవ్, ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శనివారం ఐడియల్ లేక్ పరిసర ప్రాంతంలో వాహనదారులకు సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించాల్సిన అవసరం, వాటి ప్రాముఖ్యతపై వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగాన్ని నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ప్రమాదాల సమయంలో సీట్‌బెల్ట్, హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సత్యనారాయణ, ఫిలిప్ తదితర సిబ్బంది పాల్గొని వాహనదారులతో నేరుగా మాట్లాడి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు పేర్కొన్నారు.

# లోతుకుంట జాతీయ రహదారి కోసం రైతులు స్వచ్ఛందంగా భూమి

**- స్థల యజమానులతో కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చర్చలు**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్ ):**
డిఎల్ఎన్ సి మీటింగ్ లోతుకుంట రాజీవ్ రహదారి కోసం స్వచ్ఛందంగా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన లోతుకుంట రైతులు, స్థల యజమానులతో జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జరిపిన జిల్లా స్థాయి చర్చల కమిటీ (డిఎల్ఎన్ సి) సమావేశం. రాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి స్వచ్ఛంధంగా ముందుకు వచ్చిన లోతుకుంట రైతులు, స్థలయాజమానులతో చర్చించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి. శనివారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చర్చల కమిటీ (డిఎల్ఎన్ సి) సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అందులో భాగంగా పోతాయిపల్లి అవార్డు పాస్ అయిందని, రాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి లోతుకుంట రైతులు, స్థలయాజమానులు స్వచ్ఛంధంగా ముందుకు రావడం హర్షనీయమన్నారు. తమ భూమి ఎంతో విలువైనదని, దానికి తగినట్లుగా మంచి రేటు (సుమారు రూ. 1,50,000 వరకు) ఇవ్వాలని రైతులు కలెక్టర్ ను కోరగా, కలెక్టర్ స్పందిస్తూ గత మూడు సంవత్సరాలుగా లోతుకుంటలో ఎలాంటి క్రయవిక్రయాలు జరగలేదని, అందుకుగాను అల్వాల్ సబ్-రిజిస్ట్రార్ రికార్డులలో ఆ ప్రాంతానికి సంబంధించిన ధరలను పరిగణలోనికి తీసుకొని మంచిరేటు నిర్ణయించామని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం తరపున రైతులకు అత్యుత్తమ రేటు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ నిర్ణయంతో రైతులు మరియు స్థల యజమానులు సంతృప్తి వ్యక్తం చేసి, అంగీకారం తెలిపారు. దీంతో లోతుకుంట డి ఎల్ ఎన్ సి సమావేశం సఫలమైంది. ఈ కార్యక్రమానికి ఎల్ఎ(ఇండ్స్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.మాలతి, హెచ్ఎండిఎ అధికారులు, అల్వాల్ తహసీల్దారు రాములు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాకమిషన్ చైర్మన్ గారు ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీయకండి

**- తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు పూజరి రమేశ**



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 28:** ఇబ్రహీంపట్నం మండలంతెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ ప్రభుత్వానికి అందజేసిన సిఫార సు లు ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతిసే విధంగా ఉపాధ్యాయుల ఆత్మగౌరవంను భంగం కలిగించే విధంగా ఉన్నాయని వాటిని వెంటనే సవరించాలని తపస్ రంగారెడ్డి జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు మరియు పూజరి రమేశ మాట్లాడుతూ అన్నారు విద్యా క మిషన్ తన నివేదికలో పాఠశాలలో మౌలిక వసతులు పెంపుదల జాతీయ నూతన విద్యా విధా నం అమలు అధికారుల పర్యవేక్షణ మరియు నూతన టీచర్ల నియామకాల గురించి కాకుండా తమకు సంబంధంలేని విషయం అయిన ఉపాధ్యాయుల వేతనాల గురించి మాట్లాడుతూ వా రికి ఎక్కువ వేతనాలు ఉన్నాయని సమాజందృష్టిలో వారిని కించపరిచే విధంగా మాట్లాడటం చాల దారుణం అని అన్నారు ప్రపంచంలోనే అన్నీ వృత్తులలోకెల్లా గొప్పవృత్తి ఉపాధ్యాయ వృ త్తి ఎన్నోవృత్తుల వారిని తయ్యారు చేసే ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కించపరిచేల ఉన్న సి ఫారసులను వెంటనే సవరించాలని టీచర్లకు భోధనేతర పనులనుండి మినహాయింపు ఇవ్వాల ని జిహెచ్ఎం పోస్టులు 100% ప్రమోషన్ ల ద్వారానే చేపట్టాలని అన్నారు

# గౌతమ్ మోడల్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ ఘనంగా ప్రారంభం

**- విద్యార్థుల ప్రతిభలు మెరిసిన రోజు**

**ఫిబ్రవరి 28 వెలుతురు:**
డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని ప్రసిద్ధ గౌతమ్ మోడల్ స్కూల్‌లో శనివారం అద్భుతమైన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాత్మక కార్యక్రమం సైన్స్ అంటే ఏమిటో, శాస్త్రీయ ఆలోచనలు ఎలా రోజువారీ జీవితాన్ని మార్చగలవో విద్యార్థులకు ప్రదర్శించే అరుదు వేదికగా మారింది. స్కూల్ పరిసరాలు రంగుల రాజ్యంగా, శాస్త్రీయ మోడలులతో నిండి పొర్లుగా మారాయి. ముఖ్య అతిథుల జ్యోతి ప్రజ్వలనతో ఘాటుగా ప్రారంభం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుషాయిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై వెంకన్న మరియు ఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ హాజరయ్యారు. వీరు కలిసి జ్యోతి ప్రజ్వలనలో సైన్స్ ఫెయిర్‌ను ఔపచారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డీన్ పద్మజ, ప్రధానోపాధ్యాయురాలు ఎం.వి. శేషు కుమారి, వైస్ ప్రిన్సిపాల్ గీత, ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలత, రాధిక, రాజేందర్ తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు సందర్శకులను ఆకర్షించాయి విద్యార్థులు



కృత్రిమంగా రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఫెయిర్‌లో ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఎన్విరాన్‌మెంట్ సైన్స్ వంటి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన నమూనాలు, శాస్త్రీయ ప్రయోగాలు, వినూత్న ఆవిష్కరణలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. ఉదాహరణకు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన రీసైక్లింగ్ మోడల్స్, సౌర శక్తి ఆధారిత గ్యాడ్జెట్లు, రోబోటిక్స్ ప్రాజెక్టులు ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నాయి. ముఖ్య అతిథులు ఈ ప్రాజెక్టులను ఆసక్తికరంగా పరిశీలించి, విద్యార్థుల ప్రతిభను హృదయపూర్వకంగా అభినందించారు. "ఇవి కేవలం మోడల్స్ కాదు, భవిష్యత్ ఆవిష్కర్తల మొదటి అడుగులు" అంటూ భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ, "విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక



ఆలోచనలు పెంపొందించడానికి ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు అమూల్యమైనవి. ఇవి పాఠశాల పాఠాలకు దాటి, జీవితంలో శాస్త్రాన్ని అనువర్తించే అవకాశాన్ని ఇస్తాయి" అని పేర్కొన్నారు. అన్ని విభాగాల్లోప్రైమరీ నుంచి హై స్కూల్ వరకుప్రతిభ చాటుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అదే సమయంలో, విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడంలో అక్షరాలా కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ఎం.వి. శేషు కుమారి, ఉపాధ్యాయుల జట్టును కూడా ఘనంగా ప్రశంసించారు. ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతకు వేదిక ఈ సైన్స్ ఫెయిర్ కేవలం ప్రదర్శన కాకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను వెలికితీసే శక్తివంతమైన వేదికగా నిలిచింది. విద్యార్థులు తమ ఐడియాలను ప్రదర్శించి, ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ కార్యక్రమం భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేసే మరో మైలురాయిగా మారింది.

# నరేంద్ర మోడీ గారి పాలనకు ఆకర్షితులై పటేల్ చెరువుతండా నుండి 20 మంది యువకులు బీజేపీ లో చేరిక

**- తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి ఆదరణ పెరుగుతుంది**

**- బిజెపిపార్టీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, గోగిరెడ్డి లచ్చిరెడ్డి**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 28:**
మంచాల.మండలం బిజెపి మండల అధ్యక్షుడు నూకంరాజు ముదిరాజ్ అధ్యక్షతన పార్టీ కార్యా లయంలో బీజేపీ రాష్ట్రనాయకులు బోసుపల్లి ప్రతాప్ మరియు గోగిరెడ్డి లచ్చిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింజమూరి వెంకట్ రెడ్డి గార్లసమక్షంలోపటేల్ చెరువుతండా నుండి20మంది యువ కులు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరారు ఈసందర్భంగా బిజెపినాయకులు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో బి జెపి పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది అన్నారు ప్రతి బిజెపి నాయకులు కార్యకర్తలు పే ద ప్రజల కోసం ప్రధానమంత్రి మోడీ అమలు చేస్తున్నసంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిం చాలి అన్నారు బిజెపి పార్టీ బలోపేతంకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అనిఅన్నారు కా ర్యక్ర మంలో బిజెపి జిల్లా నాయకులు దన్నే భాషయ్య పాండాలజంగయ్య గౌడ్ కొంగర జనార్దన్ రెడ్డి మెండు వెంకట్ రెడ్డి సర్పంచ్ శంకరయ్య ఉపసర్పంచ్ యాటరమేష్ రాజేందర్ శ్రీశైలం యాదిరెడ్డి రవి శేఖర్ ముత్యంరెడ్డి ఐలయ్య యువ మోర్చానాయకులు సందీప్ మోహన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి పటేల్ చెరువుతండా గ్రామంనుండి పార్టీలో చేరిన యువకులు గ్రామపంచాయతీ వార్డుసభ్యుడు మేగావత్ గణేష్ విజయ్ కుమార్ మేగవత్ రాజు హరికృష్ణ సుమన్ వినోద్ కుమార్,గణేష్ కిరణ్ రాజేష్ వినోద్ కుమార్ ప్రేమ్ కుమార్ ఉదయ్ కు మార్ నితిన్ అరుణ్ బాలు రమేష్ హతిరాం చింటూ తదితరులుపాల్గొన్నారు

# అర్హులైన పేదలకు ఇండ్ల స్థలం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ హర్షం ప్రకటించిన లింగాల రవికుమార్

**ఖమ్మం, వెలుతురు ఫిబ్రవరి 28 :**
ఖమ్మం జిల్లా వెలుగుమట్ల సమీపంలో భూధాన్ బోర్డు భూముల్లో నిరాశ్రయులైన అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించడం పట్ల బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు దళిత బహుజన సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ హర్షం ప్రకటించారు. మంత్రి పొంగులేటి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని, మంత్రి ఆధ్వర్యంలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నారని లింగాల రవికుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం భూదాన్ బోర్డు భూములలో దళారుల చేతిలో మోసపోయి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు పోలీస్ అధికారుల సహకారంతో డబ్బులు ఇప్పించేందుకు కృషి చేయాలని రవికుమార్ విజ్ఞప్తి చేశారు పునరావాస



కేంద్రాలలో ఇబ్బంది పడుతున్న భూధాన్ బాధితులకు అత్యంత వేగవంతంగా ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

# హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఘనంగా అకాడమిక్ ఫేర్





**హయత్ నగర్ వెలుతురు ఫిబ్రవరి 28:**
శనివారం (28/02/2026) హయత్ నగర్ నారాయణ పాఠశాలలో అకాడమిక్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, కంప్యూటర్, సామాన్య, సాంఘిక, సాంకేతిక పరిజ్ఞానం తో చేస్తున్న పనులను, తదితర అంశాలపై ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ విద్య ప్రగతి ప్రాజెక్టులు నేర్చుకున్న విషయాలను తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు స్వయంగా వివరించారు ధైర్యంగా మాట్లాడి తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థుల ప్రదర్శన చూసి తల్లి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నారాయణ సంస్థల డైరెక్టర్ పొంగూరు రమా నారాయణ ఆన్లైన్ లో కార్యక్రమాన్ని వీక్షించి విద్యార్థులను అభినందించారు జీ.ఎం గోపాల్ రెడ్డి, ఏ.జీ.యం రవీంద్ర బాబు గారు మరియు ఆర్.ఎం.డి మహేశ్వరి, మీనా గార్లు మరియు బ్రాంచ్ ప్రిన్సిపల్ లావణ్య, మానస గార్లు (వ-ఎష్టుఎజూం) కోఆర్డినేటర్ దివ్య,( వ-నెఅఒట) కోఆర్డినేటర్ ప్రియాంక గార్లు ఏ.ఓ చంద్ర శేఖర్ గారు మరియు వైస్ ప్రిన్సిపల్స్ కవిత, లావణ్య గార్లు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు నియోజకవర్గం బండలగూడ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి





అదే గ్రామానికి చెందిన గౌషబేగం అనారోగ్యానికి గురైన విషయం తెలిసి వారిని కూడా పరామర్శించిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు వెలుతురు ఫిబ్రవరి 28:**

# మహబూబ్‌నగర్ జిల్లా కొండెడు గ్రామంలో ఇద్దరు చిన్నపిల్లలు అదృశ్యం కుటుంబంలో తీవ్ర ఆందోళన



**కొండెడు వేలుతురు ఫిబ్రవరి 28:**
మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, కొండెడు గ్రామానికి చెందిన నిరంజన్ బరియా హనీఫా అనే మహిళకు సంబంధించిన ఇద్దరు చిన్నపిల్లలు ఇటీవల అనుమానాస్పదంగా కనిపించకుండా పోయారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు వెంటనే జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పిల్లలు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ పిల్లలను ఎవరైనా ఎక్కడైనా చూసినట్లయితే, దయచేసి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. సంప్రదించవలసిన నంబర్: 901096834

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి ని కిష్టాపురం జాతరకు ఆహ్వానించిన సురిగి నరసింహ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**
హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి నివాసంలో మునుగోడు మండలం కృష్ణాపురం గ్రామంలో జరగబోయే బ్రహ్మోత్సవాలకు మరియు రథోత్సవానికి రేపు ఉదయం రావాలని ఆహ్వానపత్రిక అందజేసి ఇట్టి కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్, చండూరు మండల నాయకులు పాలకూరి , పెద్ద అంబర్పేట్ ఇసుక లారీ యూనియన్ ఉపాధ్యక్షుడు మును కుంట్ల బలరాం గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, జజుల ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశమైన బిజెపి ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 28**
రానున్న తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు బిజెపి శాసనసభా పక్ష సమావేశం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించరూ కామారెడ్డి ఎమ్మెల్యే, బిజెపి శాసనసభాపక్ష ఉపనేత శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంలో నిర్వహించిన ఈ కీలక భేటీ లో ఎమ్మెల్సీ శ్రీ సీ.అంజిరెడ్డి , బిజెపి శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి , శాసనసభాపక్ష ఉపనేత, అదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ , సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ బాబు , ముధోల్ ఎమ్మెల్యే శ్రీ రామారావు పవార్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మాజీ సీఎం జగన్ పేరున స్వామివారికి కానుకలు అందించిన వడ్లోజు వెంకటేష్



**యాదగిరిగుట్ట వెలుతురు ఫిబ్రవరి 28**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా స్వామివారి చక్ర తీర్థ ఉత్సవము సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి , భారతి దంపతుల పేరున టిటిడి లోకల్ అడ్వైజరీ బోర్డు మాజీ మెంబర్ , వైయస్సార్సీపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు వడ్లోజు వెంకటేష్ కొండపైన విష్ణు పుష్కరిణిలో భారీ ఎత్తున పూల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భారతి దంపతుల పేరున స్వామివారి కల్యాణోత్సవం రోజున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందించామని తెలిపారు అదేవిధంగా స్వామివారి చక్రతీర్థ మహోత్సవం సందర్భంగా విష్ణు పుష్కరిణిలో రకరకాల పూలతో భారీ ఎత్తున పూల అలంకరణ నిర్వహించామని చెప్పారు . ఆలయంలో ప్రతినిత్యం జరిగే యజ్ఞ యాగాదులకు అవసరమయ్యే సమిధలను పెద్ద ఎత్తున సమకూర్చామని తెలిపారు వీటన్నింటిని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భారతి దంపతుల పేరున ఆలయానికి అందించామని వివరించారు ఆంధ్రప్రదేశ్లో తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని వేడుకున్నామని తెలిపారు . రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఆయన చేసిన మంచి పనులకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీర్వాదం ప్రజల అండ ఉంటుందని అన్నారు.

## పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి !



**మోత్కూరు, ఫిబ్రవరి 28 ( వెలుతురు న్యూస్ ):**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని జర్నలిస్టు గాదెనబోయిన నాగరాజు అన్నారు. శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య, శ్రీనివాస్ రెడ్డిలను వార్డులోని రైతులతో కలిసి పూలమాలలు, శాలువాతో పాటు శ్రీవిద్యకు చీరను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఎనిమిది వందల పైచిలుకు మెజార్టీతో కౌన్సిలర్ గా గెలుపొందడం గొప్ప విషయం అని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఇద్దరు సమాజ సేవలో భాగం కావడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ గా రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఇప్పుడు శ్రీనివాస్ రెడ్డి భార్య పన్నాల శ్రీవిద్య కూడా శ్రీనివాస్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఎనిమిదవ వార్డులో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి మురుగు కాలువలు, నూతనంగా వీధులలో రోడ్లు, సీజనల్ సమయంలో దోమల నివారణ మందులు కొట్టించడం వంటి పనులు సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించాలి అన్నారు. వార్డులోని దివ్యాంగులకు, వృద్ధులకు నూతనంగా పెన్షన్లు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి రాజాలు, అవిశెట్టి నాగరాజు, రిటైర్డ్ ఉద్యోగి నాయిని శంకర్, రైతులు కౌకుంట్ల మల్లారెడ్డి, ఆకుల సాయిలు, సోమ సత్తి, ఎడ్ల చంద్రయ్య, కొప్పుల ప్రేమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శన

**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 28:**
నార్కట్‌పల్లి పట్టణంలోని PVR శ్రీ చేతన స్కూల్ లో జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సెన్స్ ఆర్గాన్స్ (Sense Organs) అంశంపై ప్రత్యేక సైన్స్ ప్రాజెక్టును రూపొందించి ప్రదర్శించారు. విద్యార్థులు అడిమల్ల అద్వితి స్వర మరియు ఐసాక్ రాజ్ మన శరీరంలోని




ఐదు ఇంద్రియాల పనితీరు, వాటి ప్రాముఖ్యతను సులభంగా అర్థమయ్యే విధంగా వివరిస్తూ ఆకట్టుకున్నారు. ప్రాజెక్ట్ ద్వారా కళ్ళు, చెవులు, ముక్కు, నాలుక, చర్మం వంటి ఇంద్రియ అవయవాల ఉపయోగం మరియు వాటి పని విధానాన్ని వివరిస్తూ సందర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.

## కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28:**
మండలంలోని కక్కిరేణి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు స్వపరిపాల దినోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులచే వినూత్నంగా ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజల మన్నలను పొందడం జరిగింది. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఉపేందర్ జి తెలిపారు.విద్యాశాఖ మంత్రిగా అంకిరెడ్డి జశ్విక , విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా కన్నెబోయిన లిఖిత , కలెక్టరుగా చిల్లా యోగిత ,ఎమ్మెల్యేగా చిల్లా రాకేష్ , జిల్లా విద్యాధికారి నడిగోటి తనుస్వి ఎంఈఓ గా రియన్, యం ఆర్ ఓ గా శుష్మ యం.పి.డి.ఓ గా మైథిలి పాఠశాల హెచ్ఎం గా బుర్ర అక్షిత వ్యవహరించారు.. గ్రామంలో అధికారులు ర్యాలీగా వెళ్లి అక్కడక్కడ గ్రామ సమస్యలు తెలుసుకొని గ్రామ పంచాయతీ ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో ఎమ్మెల్యే గారు పాల్గొన్న అనంతరం పాఠశాలలో పలు తరగతులుసందర్శించారు.వీరు చేసిన కృషికి పలువురు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఉపేందర్ జి ఉపాధ్యాయులు జి గణేష్ , పి గోపాల్ రెడ్డి , కృష్ణ, స్వర్ణలత , ప్రశాంతి , ఎస్ఎంసి చైర్మన్ చిల్లా హేమలత మురళీకృష్ణ , మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పిట్ట రాశీరెడ్డి , వేముల సైదులు,చిల్ల భవాని , మధు, కావ్య వెంకట్, కమలాకర్, ప్రమీల, సంధ్య , ధనమ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం

### - భోజన కార్యక్రమం నిర్వహించిన ఉప సర్పంచ్ మోటే రమేష్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28:**
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ మోటే రమేష్ మైనార్టీ కాలనీలోని అర్ ఫాత్ మసీదులో ఇఫ్తార్ విందు మరియు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామన్నపేట సర్పంచ్ సత్యనారాయణ కాంగ్రెస్ పట్టణ



అధ్యక్షులు జమీరుద్దీన్ మండల నాయకులు వనం చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల నాయకులు ఎండి అక్రమ్, వార్డు సభ్యులు బండ లింగస్వామి, ఎండి అంజాద్, కొమ్ము రామస్వామి, మోటే మహేష్, గొరిగే శేఖర్, మైనార్టీ నాయకులు మీర్జా అస్లాం బేగ్, మీర్జా ఇనాయత్ బేగ్, అహ్మద్ అలీ, ఎండీ అలీం తదితరులు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 28:**
మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ని దుబ్బకాలువ గ్రామానికి వెళ్లే రోడ్డులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.. రేపు ఉదయం 11 గంటలకు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు... భూమి పూజ అనంతరం సభ ఉంటుంది... ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు



పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తున్నారు.. వేలాదిమంది ప్రజలు హాజరవుతున్న ఈ కార్యక్రమానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు... ఏర్పాట్లను మునుగోడు ఇంచార్జ్ తహసిల్దార్ నరేష్ తోపాటు స్థానిక నాయకులు పరిశీలించారు...

## రంజాన్ సందర్భంగా ఈద్గా, ఖబ్రస్థాన్ శుభ్రతపై మున్సిపల్ చైర్మన్‌కు విజ్ఞప్తి

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**
పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే ఈద్ ఉల్ ఫిత్ర్ పండుగను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఈద్గా మరియు ఖబ్రస్థాన్ ప్రాంగణాల్లో తక్షణ శుభ్రత చర్యలు చేపట్టాలని ఈద్గా కమిటీ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ మజీద్ కమిటీ సభ్యులతో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనస్ కు వినతిపత్రం సమర్పించారు. ప్రాంగణాల్లో పెరిగిన మొక్కలు, చెత్తను తొలగించడం, గోడలకు రంగులు వేయడం, బౌండరీ గోడల మరమ్మతులు చేయడం వంటి పనులు అత్యవసరమని వారు తెలిపారు. అలాగే ఈద్ నమాజ్ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌండ్ సిస్టమ్ సక్రమంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ చేసి పనులను వేగవంతం చేయాలని కమిటీ సభ్యులు



కోరారు. ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ బాధ్యత అని వారు పేర్కొన్నారు. వినతిపత్రం అందుకున్న మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షులతో పాటు జనరల్ సెక్రటరీ ఇనాయట్ అలీ, కోశాధికారి మహమ్మద్ అయూబ్, మహమ్మద్ వాసీమ్, మహమ్మద్ ఫసిఉద్దీన్, మహమ్మద్ సలీం, మహమ్మద్ మొయిన్ తదితరులు పాల్గొన్నారు.


# దళిత భూమి అగ్రవర్ణాల కబ్జా....!

- తమ భూమిని అగ్రవర్ణాలు కబ్జా చేశారని బాధితుల ఆవేదన...
- కబ్జాను అడ్డుకున్న గ్రామ సర్పంచ్ తనయుడు ప్రసాద్ రెడ్డి...
- దళితుల భూమిని ఎలా కబ్జా చేస్తారని వాగ్వాదం...
- బోరున విలపిస్తున్న దళిత బాధిత మహిళలు....
- గత 40,సంవత్సరాలనుండి తాము కబ్జాలోనే ఉన్నామన్న బాధితులు...






**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహిర్ మండలం సజ్జపూర్ గ్రామంలోని 27వ సర్వేనంబర్ లో 1ఎకరం అసైండ్ భూమిని అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం దళితులకు బ్రతకడానికి సజ్జపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ అయిన కొతిలి ఎల్లమ్మ పేరుపైన ప్రభుత్వం సంబంధిత పత్రాలు జారీ చేసింది. ఎల్లమ్మ చనిపోయిన తర్వాత ఆమె మూడవ కూతురైన అమృతమ్మ పేరుపైన అప్పటి తహసీల్దార్ సిబ్బంది రికార్డుల్లో పేరు నమోదు చేసినట్లు ఆధారాలు ఉన్నకూడా సజ్జపూర్ గ్రామానికి చెందిన కొత్తకాపు రమేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, దళితులమైన తమ భూమి పైన దౌర్జన్యం చేసి మా ఎకరం భూమి కబ్జా చేస్తుంటే గ్రామ సర్పంచ్ కు సమాచారం అందించడంతో సర్పంచ్ తనయుడు ప్రసాద్ రెడ్డి కబ్జా అవుతున్న దళిత మహిళలమైన మా భూమి వద్దకు వెళ్లి



కబ్జాకు గురవుతున్న సమయంలో జేసీబీని ఆపేయడం జరిగిందని లబ్ధిదారులు కొతిలి అమృతమ్మ, బాధితులు కోతిలి శివమ్మ, బుజ్జమ్మ, తెలిపారు. ఇదిలా ఉంటే శనివారం దళిత బాధిత మహిళలు తమకు ప్రభుత్వం ఇచ్చిన అసైండ్ భూమిని చట్టపరంగా స్వాధీనం చేసుకున్నారు. దళితులమైన మాకు న్యాయం చేయాలని సజ్జపూర్ గ్రామ సర్పంచ్ ను సర్పంచ్ తనయున్ని, గ్రామస్తులను వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన గ్రామ సర్పంచ్ కుమారుడు ప్రసాద్ రెడ్డి అండగా ఉన్నానని బాధితులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కబ్జా చేసిన వారు ఎంతటివరైన వదిలిపెట్టే ప్రసక్తే లేదని బాధితులకు ఇబ్బంది కలిగించే అగ్రకులస్తులు ఎవరైన పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠినంగా వ్యవహారిస్తామని అన్నారు.

## గో బ్యాక్ మార్వాడి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా పి.రాములు నేత

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**
ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారతదేశానికి చెందిన రాజస్థాన్, గుజరాత్, అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్, బెంగాల్ రాష్ట్రాలకు చెందిన వర్తకులు తెలంగాణ రాష్ట్రంలో నకిలీ నాణ్యతలేని వస్తువులు విక్రయిస్తూ ఒక గారడి లాంటి వ్యాపారం నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో




ఉన్న వ్యాపారులకు కార్మికులకు కృంగదీస్తున్న సందర్భంలో డాక్టర్ పిడమర్తి రవి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో "గో బ్యాక్ మార్వాడి" కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యవర్గానికి అధ్యక్షులుగా డాక్టర్ పిలమర్తి రవి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్నారు. ఈ యొక్క కార్యవర్గానికి జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు పి రాములు నేతకి "గో బ్యాక్ మార్వాడి"



రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం జరిగినది. ఈ సందర్భంగా "గో బ్యాక్ మార్వాడి" రాష్ట్ర కన్వీనర్ గా రాములు నేత మాట్లాడుతూ... వారు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రత్యక్ష తెలంగాణ ఉద్యమ తరహాలో రాబోయే రోజులలో అన్ని జిల్లాల్లో శాసనసభ నియోజకవర్గాల్లో కమిటీలు ఏర్పాటు చేసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలియజేశారు. ఈ పదవిని ఇచ్చినందుకు గో బ్యాక్ మార్వాడి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి కి కృతజ్ఞతలు తెలియజేసశారు. కార్యక్రమానికి మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్ సుప్పాల పండరినాథ్ శ్రీనివాస్ రవి లు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి.!

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్
- కోహిర్ విశ్వభారతి పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెర్

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**
కోహిర్ విద్యార్థులు పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో రాణించాలని సంగారెడ్డి జిల్లా కోహిర్ విశ్వభారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. కోహిర్ మండల పరిధిలోని శ్రీ విశ్వభారతి పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ చాటడంతో విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణిస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. 7వ తరగతి విద్యార్థి ఎం. ప్రేరిత గుండె ప్రతిమను తయారు చేసి అబ్రా



అనిపించారు.పాఠశాల విద్యార్థులు రకరకాల ప్రతిమలను తయారు చేసి సైన్స్ ఫెర్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్లో ప్రయోగాత్మకంగా సైన్స్ డే



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 28:**
నాగార్జున స్కూల్లో జాతీయ సైన్స్ డే లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ యొక్క ప్రాజెక్టులు చేసి ప్రదర్శిచడం జరిగింది. ఇందులో భాగంగా నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు రాకెట్ లాంచ్ చేసి, విద్యార్థు లు ప్రదర్శించినటువంటి ఎక్స్పరిమెంట్స్ ను ప్రయోగాత్మకంగా అడిగి తెలుసుకున్నారు. ఎక్స్పరిమెంట్స్ రాకెట్ లాంచింగ్,వాటర్ ప్యూరిఫైయర్,పొటాటో ఫ్రమ్ లైట్,హెల్తీ ఫుడ్ అండ్ జంక్ ఫుడ్,రామన్ ఎఫెక్ట్ వంటి వివిధ ప్రదర్శనలు వివరించడం జరిగింది.విద్యార్థుల ప్రదర్శనలను అభినందిస్తూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రేఖ.ఎన్,పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ, స్వప్న,సంధ్య,విజయశ్రీ, లత,వినిష తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- సురిగి చలపతి



**మునుగోడు, ఫిబ్రవరి 28 (వెలుతురు ):**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సురిగి చలపతి విమర్శించారు. శనివారం మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో నిర్వహించిన సీపీఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతు భరోసా, పెన్షన్ల పెంపు, కొత్త పెన్షన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం, పూర్తి రుణమాఫీ వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా అమలు విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఫర్టిలైజర్ యాప్ కారణంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని,ఆ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్, సీనియర్ నాయకులు ఎరుకొండ అంజయ్య,మేడి చంద్రయ్య,తాటికొండ చిన్న సైదులు,ఎరుకొండ భాగ్యలక్ష్మి, నాగేష్, చింతల వెంకటయ్య, పులకరం పాపయ్య, కాటమయ్య, యాదయ్య,శ్రీకాంత్, రామకృష్ణ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**మునుగోడు,ఫిబ్రవరి 28(వెలుతురు):**
జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల (సిబిఎస్ఈ) లో సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎలిజబెత్ రాణి మాట్లాడారు సృజనాత్మక ఆలోచనలే ఆవిష్కరణలకు దారితీస్తాయని పేర్కొన్నారు.సివి రామన్ అడుగుజాడల్లో విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలు చేసి భవిష్యత్ సైంటిస్టులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.గాలి మరలు,గుండె పనితీరు, చిన్న కూలర్,విద్యుత్ ఉత్పత్తివిధానం,సౌరశక్తి వినియోగం, పర్యావరణ పరిరక్షణ,నీటి సంరక్షణ తదితర 35కి పైగా ప్రయోగాలు తయారు చేశారు.విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం పై తమ ఆసక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల బూచినెల్లిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**



ప్రాథమిక పాఠశాల బూచినెల్లిలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించి తమ సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం మరియు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని ప్రతిబింబించారు. విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచినెల్లి ప్రధానోపాధ్యాయులు లాలయ్య మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో జరిగే ప్రతి అంశం విజ్ఞాన శాస్త్రంతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకుని, ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలంటే కృషి, పట్టుదల, సాధన అవసరమని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభహేమలత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ నిర్మాణ కర్తలని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు విద్యార్థులు శ్రద్ధగా చదవాలని కోరారు. విజ్ఞానం దేశ ప్రగతికి పునాది అని, శాస్త్రీయ అవగాహనతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపాల్, విజయలక్ష్మి, విజయకుమార్, గోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపు

**- మహీంద్రా ఉన్నత పాఠశాలలో లీగల్ సదస్సు...**

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహీంద్రా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు వివిధ చట్టాల ప్రాముఖ్యతపై వివరించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, బాధ్యతాభావం అలవర్చుకోవాలని సూచించారు. చదువుతో పాటు సమాజంలో అమల్లో ఉన్న ప్రాథమిక చట్టాలపై అవగాహన కలిగి ఉండటం అవసరమని తెలిపారు. ముఖ్యంగా బాలికలు, మహిళల పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడిన వారిపై చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై స్పష్టమైన వివరణ ఇచ్చి, ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే పెద్దలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం, ఉచిత న్యాయ సేవల హక్కు వంటి అంశాలపై వివరించారు. బాల్య వివాహం, బాల కార్మిక వ్యవహారాలు ఎక్కడైనా గమనించిన పక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు లేదా 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 100 (పోలీస్ హెల్ప్‌లైన్) నంబర్లకు సమాచారం






ఇవ్వవచ్చని సూచించారు. మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయాన్ని కూడా సంప్రదించవచ్చని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఇస్మాయిలప్ప గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

## నాన్నగారి జ్ఞాపకార్థం వాటర్ బాటిల్ పంపిణీ



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 :**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మా నాన్న సీనియర్ జర్నలిస్ట్ కీ.శే. చాకలి బాలరాజ్ మనుర్ జ్ఞాపకార్థం బర్దిపూర్ కు పాదయాత్రగా వెళ్తున్న సత్యగామ చౌరస్తా వద్ద ఆదివారం టాటా గ్లూకో మరియు వాటర్ బాటిల్స్ ను రెండవ సంవత్సరం అందజేయడం జరిగింది. మా కుటుంబ సభ్యులపై దత్తగిరి మహారాజ్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నాం.

## పది పరీక్షల తీరు మారేనా

- మంచి విద్యార్థులకు అన్యాయం
- మాస్ కాపీయింగ్ కు పూర్తి సహకారం
- పరీక్ష కోసం ప్రవేట్ పాఠశాలల వసూళ్ల
- పర్వం అధికారుల పర్యవేక్షణ నిల్

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 :**

సంగారెడ్డి జిల్లా :- మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలను ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని సజావిగా నిర్వహిస్తారా లేదా తూతూ మంత్రంగా మాస్ కాపీయింగ్ కు పెద్ద పీట వేస్తారా అని పలువురు విద్యావంతులు, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

గడచిన కొనేళ్లుగా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో వివిధ సెంటర్లో పదవ తరగతి పరీక్షలు ఇష్టారాజ్యంగా కొనసాగిస్తూ, మాస్ కాపీయింగ్ పాల్పడుతున్నారు. దీనివల్ల బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. ఇందుకు స్వయంగా కొందరు అధికారులు,మరి కొందరు టీచర్లే వత్తాసు పలకడం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోంది.

**మనీ మేనేజ్మెంట్ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు**

పదో తరగతి పరీక్షలు రాస్తున్న ఒక్కొక్క స్టూడెంట్ దగ్గర నుండి కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఒక స్టూడెంట్ వద్ద నాలుగు నుంచి ఐదువేల రూపాయలు వసూలు చేసి, ఉన్నతాధికారులతో కుమ్మక్కై మేమే దగ్గరుండి అన్ని పరీక్షల్ని బాగా రాయిస్తామని చెప్పి వసుళ్ల పర్వానికి నాంది పలుకుతున్నారు. ఇదే అదునుగా భావించి ప్రభుత్వ టీచర్లు సహకరించి వాళ్ళ పిల్లల్ని కూడా పరీక్షలు బాగా రాయించాలని చూస్తున్నారు.

**పరీక్ష కంటే ముందే పేపర్లు బయటకు**

పదో తరగతి పరీక్షలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నప్పటికీ పరీక్ష ప్రారంభం కాకముందుకే పరీక్ష పేపర్లు బయటకు వచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఎగ్జామ్స్




సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించి అక్కడికి ఎవ్వరు రాకుండా చూడాల్సినటువంటి అధికారులు చేతులెత్తేయడంతో వివిధ పరీక్ష సెంటర్ల బయట కూరగాయ మార్కెట్లను తలపిస్తున్నాయి.


**పదిలో 100 శాతం ఇంటర్లో 30 శాతం**

పదో తరగతి పరీక్షల్లో 100% పర్సంటేజ్ సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎగ్జాంలో కనీసం పాస్ గాని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. సబ్జెక్టు మీద సరైన అవగాహన లేకపోగా మాస్ కాపింగు పాల్పడి 10 వ తరగతి ఎట్లాగో పాస్ చేయించిన మాస్టారు ఇంటర్మీడియట్ లో ఏమి చేయలేక చేతులు ఎత్తడంతో చదవడం మర్చిపోయిన స్టూడెంట్స్ నానా అవస్థలు పడుతున్నారు.

## శ్రీ సాయి అలేఖ్య ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా రైతుకు వందనం



**బషీర్ బాగ్ ఫిబ్రవరి 28 (వెలుతురు):**



శ్రీ సాయి అలేఖ్య ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎల్బీ స్టేడియంలో రైతుకు వందనం రైతే రాజు పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ.. రైతుల కోసం రైతులతో పాదయాత్రను చేసినట్లు తెలిపారు. రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ వారి కష్టాలకు తగిన ప్రతి ఫలాన్ని చూపే విధంగా ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ భూమి సేద్యంలో తక్కువ నీరు వాడి ఎక్కువగా దిగుబడి వచ్చేటట్టుగా తగు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఏ నిస్వార్థంతో పని చేసే నిత్య కృషి వలుడు రైతు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సత్కరించారు. అంతకముందు 5000 మంది కళాకారులతో రైతుకు నీరాజనం కల్పిస్తూ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ నృత్య ప్రదర్శన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సంపాదించుకుంది. కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పెద్ది రెడ్డి సినీ నిర్మాత సత్యనారాయణ, వీవీకే బిల్డర్స్ అధినేత విజయ్ కుమార్, హైకోర్ట్ న్యాయవాది వెంకటేశ్వరి శ్రీధర్ సంస్థ అధ్యక్షురాలు అరుణ ఉపద్రష్ట, బొంగి నరేందర్లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ సంస్థల పరిసరాల్లో రోహింగ్యాల నివాసాలు

- దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం
- 26 కాలనీల్లో వేలాది మంది రోహింగ్యాల నివాసాలు
- తక్షణమే విదేశీ చొరబాటుదారులు, రోహింగ్యాల అక్రమ నివాసాలను ఖాళీ చేయించండి
- వారికి గుర్తింపు పత్రాలు ఎలా వచ్చాయో విచారణ జరపండి
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 28:**

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లిం అక్రమ వలసదారులను గుర్తించి వారిని ఆయా దేశాలకు పంపేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కేంద్ర ప్రభుత్వానికి



విజ్ఞప్తి చేసింది. ఆయా రోహింగ్యాలు, వలసదారులంతా దేశ రక్షణ సంస్థలున్న పరిసరాల్లో నివాసం ఉంటున్నాయని, దీనివల్ల దేశ భద్రతకు పెను ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు భాగ్యనగర్ ఉత్సవ సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.రాఘవ రెడ్డి, రావినూతల శశిధర్ సహా పలువురు నేతలు శనివారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేసింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిసరాల్లో బంగ్లాదేశ్, రోహింగ్యా అక్రమ వలసదారుల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల 24న శ్యామ్ సుందర్ సంఘ్ అనే సంస్థ "జాగో భాగ్యనగర్ చలో బలాపూర్" పేరుతో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో సుమారు 26 అక్రమ రోహింగ్యా కాలనీలు ఉన్నట్లు తెలిపారు. ఈ కాలనీలన్నీ రక్షణ శాఖ భూములు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములలోనే ఉన్నాయని పేర్కొన్నారు. అక్రమ వలసదారులు రక్షణ ప్రాంతాలు మరియు వ్యూహాత్మక ప్రాంతాల దగ్గర నివసించడం వల్ల జాతీయ భద్రతకు ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వలసదారులు స్థానిక ప్రజల జీవన విధానంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరివల్ల అక్రమ కార్యకలాపాలు, నేరాలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న వేలాది బంగ్లాదేశీయులు, రోహింగ్యా వలసదారులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకుని, వారిని వారి దేశాలకు పంపించాలని కోరారు. ముఖ్యంగా ప్రజల భద్రత కోసం ఐ=ఐూ, ఐ=ఐూ, =జ× పరిసర ప్రాంతాలతోపాటు ఇతర వ్యూహాత్మక ప్రాంతాల్లోని బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లిం చొరబాటుదారుల ఆక్రమ నివాసాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అందుకోసం తక్షణమే ఆయా చొరబాటుదారులను గుర్తించి అరెస్ట్ చేయాలని కోరారు. దీంతోపాటు ఆయా చొరబాటుదారులు అధికారిక గుర్తింపు పత్రాలు ఎలా పొందారో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో శాంతిభద్రత లు అదుపులో లేకుండా పోయాయి

**- కామారెడ్డి లో బిజెపి ఎల్ పి సమావేశం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 28**



రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పాయని, హోంశాఖను ఒవైసీ బ్రదర్స్ చేతిలో పెట్టారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కామారెడ్డి ఎమ్మెల్యే నివాసంలో శనివారం బీజేఎల్పీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బీజేఎల్పీ సమావేశంలో తీర్మానాలు. వివరించారు ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి హేయనీయమన్నారు. ఎమ్మెల్యేకే ఈ పరిస్థితి ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి పై గెలిచిన ఎమ్మెల్యేకు సెక్యూరిటీ ఇవ్వకుండా కాంగ్రెస్ గుండాల హత్యాయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేపై హత్యాయత్నానికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై కేసు నమోదు చేయకుండా బీజేపీ కార్యకర్తలపై దాడిచేసి అరెస్ట్ చేయడం కక్షసాధింపు చర్యలో భాగమేనన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గతి తప్పాయని, బాన్సువాడ, నాగర్ కర్నూల్, నిర్మల్ ఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో హోంశాఖ మంత్రి లేడని, సీఎం దగ్గరే ఆ శాఖ ఉందని, వీటన్నింటికి సీఎం రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీజేఎల్పీ సమావేశంలో ఈ మేరకు పలు తీర్మానాలు చేశామని శాసనసభాపక్ష నేత పేర్కొన్నారు. కేంద్రం తెచ్చిన బడ్జెట్ దేశాభివృద్ధికి పెద్దపీట వేసిందని, దీనికి ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశామన్నారు. రాష్ట్రంలో బిజెపి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. ఇందుకోసం పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్థాయిలో ఇంటింటికి బిజెపి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించాలని ప్రచారం నిర్వహించాలని సూచించారు.

## బాన్సువాడ వెళ్తున్న ఎమ్మెల్యేల అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 28**

కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంలో బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ మేరకు సదాశివనగర్ మండలం పద్మాజీవాడ ఎక్రోస్డ్ వద్ద పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. కామారెడ్డిలో బీజేఎల్పీ సమావేశం అనంతరం బాన్సువాడకు బయలుదేరిన బీజేపీ ఎమ్మెల్యేలను



పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాన్సువాడ తెలంగాణలోనే ఉందావేరే దేశంలో ఉందా.. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన ఎమ్మెల్యేలు మాట్లాడుతూబాన్సువాడ తెలంగాణలోనే ఉందా.. లేక ఇతర దేశంలో ఉందా అని ప్రశ్నించారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణలో మరో నిజాం పాలన సాగుతుందంటూ మండిపడ్డారు. బాన్సువాడలో హిందువుల మీద అఘాయిత్యాలు, లాఠీఛార్జ్, యువతపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబాలను పరామర్శించాలని, పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయని, ఇప్పటివరకు బెయిల్ రాలేదన్నారు. దబాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పేందుకు బాన్సువాడకు వెళ్తుంటే అడ్డుకోవడం శోచనీయమని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. తాము అనుమతించినప్పుడే వెళ్లాలని పోలీసులు చెప్పడం చూస్తుంటే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏ విధంగా పని చేస్తుందో అర్థం అవుతుందన్నారు. గతంలో రజాకార్ల పాలన గురించి విన్నామని, ఇప్పుడు చూస్తున్నామని వ్యాఖ్యానించారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ హిందుగాళ్లు బొందుగాళ్లు అంటే ఎలా బుద్ధిచెప్పారో భవిష్యత్తులో కాంగ్రెస్ కు కూడా అదే విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 28:**

ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా శనివారం స్థానిక కరీంనగర్లో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రధాన ప్రధాన కార్యదర్శి దుగ్గలి శ్రీధర్ ల ఆధ్వర్యంలో మేరు కులస్తుచే కేక్ కట్ చేయించి. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేరు కులస్తులు బీసీ కరీంనగర్ యువజన జిల్లా అధ్యక్షులు మంతెన కిరణ్ మాట్లాడుతూ చేతివృత్తి మీద ఆధారపడిన మేరు కులస్తులకు రెడీమేడ్ వస్త్ర వ్యాపారం చెంపపెట్టుగా మారిందన్నారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కులస్తులని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ,డబుల్ బెడ్ రూములు అందజేయాలని కోరారు. ముఖ్యంగా కుట్టు పని మీద ఆధారపడి జీవిస్తున్న మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయాలని ,టైలర్ షాపులకు ఉచిత కరెంటు వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేరు కులస్తులు మాడిశెట్టి శ్రీనివాస్ అనిల్ కిషోర్ గోపి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 28**

పేదలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను అందిస్తుందని కామారెడ్డి జిల్లా దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి లు అన్నారు. మండలంలోని చింతమాను పల్లి గ్రామంలో నీల లక్ష్మీ –నవీన్ కు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షాన ఉంటుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదేశానుసారం తాము ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రబోయిన స్వామి. ముత్యంపేట సర్పంచ్ అక్షర శ్రీనివాస్. డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సీతారాశీ మధు. శంకర్ రెడ్డి, సంజీవరెడ్డి,శేఖర్, లావణ్య, బాలమణి, షమ్మీ బాల్ నర్సు సా్రా రాజు.తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడైన నీల లక్ష్మీ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బట్టలు పెట్టి గౌరవించారు.

# కామారెడ్డి జిల్లాలో పర్యటించిన ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 28**



కామారెడ్డి జిల్లాపిట్లం మండలం, బుర్నాపూర్ , గాంధారి మండలం గండిపేట్ గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పిట్లం మండలం బుర్నాపూర్ మార్కెట్ యార్డ్ కు చేరుకున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మెన్ ను అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సంబంధిత అధికారులు పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం బుర్నాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల పై ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభ్యర్థనలు సంక్షేమ కార్యక్రమాల అమలు పై వివరాలు తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా చైర్మన్ కి వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా బుర్నాపూర్ గ్రామపెద్దలతో మార్చి 9వ తేదీన ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గండిపేట్ గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సర్పంచ్ , ఉపసర్పంచ్ సమన్వయంతో కలసికట్టుగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే పరస్పర సహకారం , సమన్వయం పాటించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, రహదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్, ఉప సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టి గండిపేట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తహసీల్దార్ లు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం వేళ పలు విమానాలకు ఆటంకం

## శంషాబాద్ నుంచి పలు రూట్లలో విమానాలు రద్దు

**హైదరాబాద్,ఫిబ్రవరి28( వెలుతురు):**

ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన పలు విమానాలు రద్దయ్యాయి. ఇప్పటికే 10 విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు నిరాశగా వెనుదిరిగారు. దేశంలో ఉన్న పలు ఎయిర్ పోర్టల నుంచి ఇరాన్ ఇజ్రాయిల్ వెళ్ళే విమానాలు రద్దు కావడం గమనార్హం. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయిల్‌లో అన్ని ఎయిర్ పోర్టులు మూసివేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆర్మీ దాడులు చేస్తుండగా.. ఖతార్, బెహ్రాయిన్, కువైట్, యూఏఈలో ఉన్న అమెరికా ఫోర్సెస్‌పై ఇరాన్ మిస్సైల్స్‌తో విరుచుకుపడుతున్న పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఖతార్, కువైట్, యూఏఈ దేశాలు ఎయిర్ స్పేస్ ను క్లోజ్ చేశాయి. ఖతార్ రాజధాని నగరం దోహాలో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. ఖతార్ డిఫెన్స్ మినిస్టీ ఈ మిస్సైల్ అటాక్?ను ధృవీకరించింది. దోహా నగరాన్ని ఇరాన్ మిస్సైల్స్ టా÷–గ్గ÷ట్ చేసినట్లు తెలిసింది. ఇజ్రాయెల్ కూడాఎయిర్ స్పేస్‌ను క్లోజ్ చేసింది. టెల్ అవీవ్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. మార్చి 7 వరకు ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, లెబనాన్‌లోని బీరుట్, ఒమన్‌లకు విమానాలను నిలిపివేస్తున్నట్లు జర్మనీకి చెందిన విమానయాన సంస్థ లుఫ్తాన్సా తెలిపింది. శనివారం, ఆదివారం దుబాయ్‌కు బయలుదేరే విమానాలను కూడా ఈ ఎయిర్ లైన్ కంపెనీ నిలిపివేసింది. హంగేరీకి చెందిన తక్కువ ధర క్యారియర్ విజ్ ఎయిర్ సంస్థ.. మార్చి 7 వరకు ఇజ్రాయెల్, దుబాయ్, అబుదాబి, ఒమన్?లకు బయలుదేరే అన్ని విమానాలను తక్షణమే నిలిపివేసింది. ఇరాన్‌లో దాడుల తర్వాత డచ్ క్యారియర్ ఐఒఓ ఆమ్స్టర్డామ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్లే విమానాన్ని రద్దు చేసింది. ఢిల్లీ నుంచి –టెల్ అవీవ్ వెళ్లాల్సిన విమానాన్ని ఎయిర్ ఇండియా దారి మళ్లించింది. ఇజ్రాయెల్ గగనతలం మూసివేయడంతో ఎయిర్ ఇండియా ఢిల్లీ–టెల్ అవీవ్ విమానాన్ని (ఒఎ139) ముంబైకి మళ్లించడం గమనార్హం.

# తెలుగు భాష భవిష్యత్తు మన చేతుల్లోనే ఉన్న బాధ్యత!



**- డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**

కాకతీయ విశ్వవిద్యాలయం.

*"అమ్మ భాషకు అంపశయ్య" అనే పదబంధం కేవలం భావోద్వేగ ప్రకటన కాదు; అది సమకాలీన భారత సమాజం ఎదుర్కొంటున్న గంభీరమైన సాంస్కృతిక సంక్షోభానికి ప్రతీక. మాతృభాష అనేది శిశువు మొదట వినే శబ్దం, మొదట పలికే అక్షరం, మొదట అర్థం చేసుకునే భావజాలం. వ్యక్తిత్వ నిర్మాణం, మానసిక వికాసం, సాంస్కృతిక స్వరూపంఈ మూడు మాతృభాషతో ముడిపడి ఉంటాయి. అయినా, 21వ శతాబ్దంలో గ్లోబలైజేషన్, మార్కెట్ ఆధారిత విద్యా విధానాలు, నగరీకరణ ప్రభావం, సాంకేతిక విప్లవం కారణంగా మాతృభాషల ప్రాముఖ్యత క్రమంగా తగ్గిపోతున్న దృశ్యం కనబడుతోంది.*

భారతదేశం వంటి బహుభాషా దేశంలో ఈ పరిస్థితి మరింత సంక్లిష్టంగా కనిపిస్తుంది. 2011 జనగణన ప్రకారం భారతదేశంలో 121 ప్రధాన భాషలు, 19,500 పైగా మాతృభాషల రూపాలు నమోదు అయ్యాయి. అయినా, వాటిలో అనేక భాషలు వినియోగంలో తగ్గుముఖం పడుతున్నాయి. యునెస్కో నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 7,000 భాషల్లో సుమారు 40% భాషలు అంతరించిపోవడానికి అంచున ఉన్నాయి. ఈ నేపథ్యం "అమ్మ భాషకు అంపశయ్య" అనే ఆందోళనకు శాస్త్రీయ ఆధారం ఇస్తోంది.

**మాతృభాష: వ్యక్తిత్వపు మూలస్తంభం**

మాతృభాష కేవలం సంభాషణ సాధనం కాదు; అది మన భావ ప్రపంచానికి ఆధారం. పిల్లలు 06 సంవత్సరాల మధ్య మాతృభాష ద్వారా ఆలోచనా పద్ధతులను అభివృద్ధి చేసుకుంటారు. శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నట్లుగా, మాతృభాషలో విద్యాబోధన పొందిన విద్యార్థులు ఇతర భాషలో మొదలైన విద్యతో పోలిస్తే 3040% మెరుగైన అవగాహన చూపుతారు. భావవ్యక్తీకరణలో స్వేచ్ఛ, సృజనాత్మకత, తర్కశక్తిఇవి మాతృభాష ద్వారా సులభంగా వికసిస్తాయి. ఫిన్లాండ్ దేశం తన మాతృభాషలోనే ప్రాథమిక విద్య అందించడం వల్ల విద్యా ప్రమాణాల్లో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది. అదే విధంగా జపాన్ సాంకేతిక అభివృద్ధి సాధించినప్పటికీ తన జపనీస్ భాషకు ప్రాధాన్యత తగ్గనివ్వలేదు.

**వలస ప్రభావం: చరిత్రలో భాషా మార్పులు**

భారతదేశంలో భాషా రాజకీయాలు వలస పాలన కాలంలో కొత్త దిశను తీసుకున్నాయి. 1835లో ప్రవేశపెట్టిన విద్యా విధానం ద్వారా ఇంగ్లీష్ విద్యకు ప్రాముఖ్యత పెరిగింది. ఈ విధానం స్థానిక భాషలను రెండో స్థానంలోకి నెట్టింది. ఫలితంగా, ఇంగ్లీష్ విద్య 'ఉన్నత స్థాయి' ప్రతీకగా మారింది. ఈ భావన స్వాతంత్ర్యం తర్వాత కూడా పూర్తిగా మారలేదు. స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగం భాషా వైవిధ్యాన్ని గౌరవించింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో 22 భాషలకు గుర్తింపు లభించింది. అయినా, ఆచరణలో ఇంగ్లీష్ ఆధిపత్యం తగ్గలేదు. నగరాల్లో ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలల సంఖ్య గత 25 సంవత్సరాల్లో 3 రెట్లు పెరిగింది.

**గ్లోబలైజేషన్ ప్రభావం**

1991 ఆర్థిక సంస్కరణల తర్వాత భారతదేశం గ్లోబల్ మార్కెట్‌కు తెరుచుకుంది. బహుళజాతి సంస్థలు, ఐటి రంగం, అంతర్జాతీయ వాణిజ్యంఇవి ఇంగ్లీష్ ప్రాముఖ్యతను పెంచాయి. ఉద్యోగ అవకాశాల కోసం తల్లిదండ్రులు ఇంగ్లీష్ విద్యను ప్రాధాన్యంగా ఎంచుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలలు వేగంగా విస్తరించాయి. ఇది ఒకవైపు అవకాశాలను విస్తరించినా, మరోవైపు మాతృభాషలపై ప్రతికూల ప్రభావం చూపింది. పిల్లలు ఇంట్లో ఒక భాష, పాఠశాలలో మరొక భాష నేర్చుకోవడం వల్ల భావవ్యక్తీకరణలో విభిన్నత పెరిగింది. భాషా సంక్లిష్టత మానసిక ఒత్తిడికి కూడా కారణమవుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**సాంకేతిక విప్లవం: భాషా వినియోగంలో మార్పులు**

స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా, డిజిటల్ కంటెంట్ఇవి భాషా వినియోగాన్ని ప్రభావితం చేశాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిజిటల్ కంటెంట్‌లో 55% కంటే ఎక్కువ భాగం ఇంగ్లీష్‌లోనే ఉంది. స్థానిక భాషల డిజిటల్ ఉనికి పరిమితంగానే ఉంది. అయినా, ఇటీవల ప్రాంతీయ భాషా యాప్‌లు, యూట్యూబ్ ఛానెల్లు పెరుగుతున్నాయి. ఇది ఆశాజనక పరిణామం. అనువాద సేవలు, వాయిస్ ఇన్‌పుట్ సదుపాయాలు స్థానిక భాషలకు అందుబాటులోకి వస్తున్నాయి. అయినా, నాణ్యత, సాంకేతిక పదజాలం విషయంలో ఇంకా అభివృద్ధి అవసరం ఉంది.

**మాతృభాష హ్రాసం: సామాజిక ప్రభావాలు**

మాతృభాష వినియోగం తగ్గడం వల్ల సంస్కృతిక మూలాలు దెబ్బతింటాయి. జానపద సాహిత్యం, సామెతలు, పద్య సంపదఇవి తరతరాలకు సంక్రమించకుండా మిగిలిపోతాయి. భాషలోని భావసంపద కోల్పోతే సమాజ చైతన్యం బలహీనమవుతుంది. భాషా హ్రాసం కేవలం సంభాషణలో మార్పు కాదు; అది సాంస్కృతిక గుర్తింపులో సంక్షోభం. 2022 నివేదిక ప్రకారం ప్రతి 2 వారాలకు ఒక భాష అంతరించిపోతోంది. ఒక భాష అంతరించిపోతే ఆ భాషలో ఉన్న చరిత్ర, జ్ఞానం, ఆచారాలు కూడా అంతరించిపోతాయి.

**విద్యా విధానాలు: మార్గదర్శక దిశ**

మాతృభాషలో ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అంతర్జాతీయ స్థాయిలో సూచనలు వస్తున్నాయి. భారతదేశంలో 2020లో అమలులోకి వచ్చిన విద్యా విధానం ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో బోధనను ప్రోత్సహించింది. ఇది సానుకూల అడుగు. అయితే అమలు స్థాయిలో సవాళ్లు ఉన్నాయిపాఠ్యపుస్తకాల కొరత, ఉపాధ్యాయుల శిక్షణ లోపం, తల్లిదండ్రుల మానసిక అభిప్రాయాలు.

## భవిష్యత్ దిశ: పునరుజ్జీవనం సాధ్యమేనా?

**మాతృభాష పునరుజ్జీవనం సాధ్యమే. ఇందుకు కొన్ని చర్యలు అవసరం:**

1. ప్రాథమిక విద్య పూర్తిగా మాతృభాషలో అందించడం
2. డిజిటల్ కంటెంట్ సృష్టిలో స్థానిక భాషలకు ప్రాధాన్యత
3. సాహిత్య ఉత్సవాలు, భాషా దినోత్సవాలు నిర్వహించడం
4. భాషా పరిశోధనకు నిధులు పెంచడం
5. కుటుంబ స్థాయిలో మాతృభాష వినియోగాన్ని ప్రోత్సహించడం

దేశాల అనుభవం చూపిస్తోందిసాంకేతిక అభివృద్ధి, గ్లోబల్ అవకాశాలు ఉన్నప్పటికీ మాతృభాషను కాపాడుకోవచ్చు. భాషా గౌరవం సమాజ చైతన్యంతో ముడిపడి ఉంటుంది.మ్మ భాషకు అంపశయ్య" అనే భావన వాస్తవానికి హెచ్చరిక. భాష మన ఆత్మకు ప్రతిబింబం. మాతృభాషను కోల్పోతే మన మూలాలను కోల్పోతాం. గ్లోబల్ ప్రపంచంలో ఇతర భాషలు నేర్చుకోవడం అవసరం; కాని మాతృభాషను త్యజించడం అవసరం కాదు. ద్విభాషా, బహుభాషా సామర్థ్యం సమాజానికి బలం ఇస్తుంది. భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి, సాహిత్యం, జ్ఞాన సంపద అందించాలంటే మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ విధానాలు, విద్యా సంస్కరణలు, సాంకేతిక అభివృద్ధి సరైన దిశలో ప్రయాణిస్తే మాతృభాష పునరుజ్జీవనం సాధ్యమే. లేకపోతే, "అమ్మ భాషకు అంపశయ్య" అనే పదబంధం కేవలం ఆవేదనగా కాక, చరిత్రలో ఒక వాస్తవంగా మిగిలిపోవచ్చు.

2.అంపశయ్య అనే కాడ కనుమరుగవుతున్న తెలుగు భాష అనే భావన కేవలం భావోద్వేగ నినాదం కాదు; అది ఒక సమాజపు ఆత్మ పరిశీలన. ఒక భాష అంతరించిపోవడం అనేది ఒక వంశవృక్షం వాడిపోవడం లాంటిది. భాషలోనే మన జ్ఞాపకాలు, మన చరిత్ర, మన కుటుంబ సంబంధాలు, మన సంస్కృతి, మన తత్వం నిలిచుంటాయి. తెలుగు భాష అనేది వేల సంవత్సరాల సాహిత్య సంపదను, తత్వ చింతనను, జానపద జీవనాన్ని, ప్రజాస్వామ్య చైతన్యాన్ని మోసుకొస్తున్న జీవంత సంపద. అయినప్పటికీ ఆధునిక సమాజంలో ఆమె స్థానంపై అనిశ్చితి కనిపించడం ఆందోళన కలిగించే విషయం.

2011 జనగణన ప్రకారం సుమారు 8.1 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారిగా నమోదు అయ్యారు. సంఖ్యాపరంగా ఇది బలమైన స్థితి. అయినా భాషా వినియోగ స్వరూపం మారిపోతున్నది. నగరాల్లో కుటుంబ స్థాయిలోనే ఇంగ్లీష్ సంభాషణ పెరుగుతోంది. ప్రైవేట్ విద్యా వ్యవస్థలో ఇంగ్లీష్ మాధ్యమ ఆధిపత్యం 70% పైగా ఉందని కొన్ని విద్యా విశ్లేషణలు సూచిస్తున్నాయి. పిల్లలు పాఠశాలలో ఇంగ్లీష్‌లో ఆలోచిస్తూ, ఇంటిలో మిశ్రమ భాష వాడుతూ పెరుగుతున్నారు. ఫలితంగా శుద్ధ తెలుగు పదసంపదపై పట్టుదల తగ్గుతోంది. పదజాలం క్షీణించడం అంటే భావవ్యక్తీకరణ క్షీణించడం.

భాషా హ్రాసం కేవలం విద్యా రంగానికే పరిమితం కాదు. మీడియా రంగంలోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. టెలివిజన్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు, సోషల్ మీడియా వేదికల్లో మిశ్రమ భాష వాడకం పెరిగింది. ఇది సహజ పరిణామమే అనిపించినా, దీర్ఘకాలంలో భాషా నిర్మాణాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఒక తరానికి భాషలో లోతైన పట్టు లేకపోతే తదుపరి తరానికి మరింత దూరమవుతుంది. ఈ ప్రక్రియ 2030 సంవత్సరాల్లో స్పష్టంగా కనిపించే ప్రమాదం ఉంది.

అయితే ఆశలేని పరిస్థితి కాదు. చరిత్ర చూస్తే తెలుగు ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడి ఉంది. విదేశీ పాలన కాలంలోనూ సాహిత్య స్రవంతి ఆగలేదు. సామాజిక సంస్కరణ ఉద్యమాల కాలంలోనూ భాష చైతన్యానికి వేదికగా నిలిచింది. 20వ శతాబ్దంలో ముద్రణా విప్లవం భాషను ప్రజల్లోకి తీసుకెళ్లింది. 21వ శతాబ్దంలో డిజిటల్ వేదిక అదే పాత్ర పోషించగలదు. ఇప్పటికే వేలాది బ్లాగులు, యూట్యూబ్ ఛానెల్లు, ఆడియో పుస్తకాలు, పోడ్కాస్ట్‌లు తెలుగు కంటెంట్ సృష్టిస్తున్నాయి. ఈ సంఖ్య ప్రతి సంవత్సరం 1520% పెరుగుతోందని డిజిటల్ మార్కెట్ అధ్యయనాలు సూచిస్తున్నాయి.

విద్యా రంగంలో 2020లో ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం ప్రాథమిక స్థాయిలో మాతృభాష బోధనకు ప్రాధాన్యత ఇచ్చింది. ఈ విధానం సమర్థంగా అమలు అయితే 1015 సంవత్సరాల్లో భాషా అవగాహనలో గణనీయ మార్పు కనిపించవచ్చు. పిల్లలు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు మాతృభాషలో పునాది పొందితే ఆలోచనా శక్తి, సృజనాత్మకత, భావవ్యక్తీకరణ మెరుగుపడతాయి. ఆపై ఇతర భాషల అధ్యయనం సులభమవుతుంది. ద్విభాషా సామర్థ్యం మేధో వికాసానికి బలం ఇస్తుందని అనేక పరిశోధనలు నిరూపించాయి.

కుటుంబ స్థాయిలో తీసుకునే నిర్ణయాలు అత్యంత కీలకం. ఇంట్లో పిల్లలతో తెలుగు మాట్లాడటం, కథలు చెప్పడం, పుస్తకాలు చదివించడం, పండుగల సందర్భంగా సంప్రదాయ గీతాలు పాడటంఈ చిన్న చర్యలే భాషకు ప్రాణం పోస్తాయి. భాషను పాఠ్యపుస్తకాలకు పరిమితం చేస్తే అది జీవితం నుంచి దూరమవుతుంది. జీవనంలో భాగమైతేనే అది నిలుస్తుంది.

ప్రభుత్వ స్థాయిలోనూ దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. భాషా పరిశోధనకు నిధులు కేటాయించడం, నిఘంటువుల ఆధునీకరణ, సాంకేతిక పదజాల అభివృద్ధి, అనువాద ప్రాజెక్టులు చేపట్టడం అవసరం. శాస్త్ర, సాంకేతిక, వైద్య, న్యాయ రంగాల్లో సమకాలీన పదజాలం అభివృద్ధి చేస్తే తెలుగు ఆధునిక అవసరాలకు తగిన భాషగా నిలుస్తుంది. లేకపోతే ఉన్నత విద్యలో భాష ప్రాముఖ్యత తగ్గే ప్రమాదం ఉంది.


ప్రపంచ అనుభవం ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది: ఆర్థిక అభివృద్ధి సాధించిన దేశాలు తమ మాతృభాషను విడిచిపెట్టలేదు. వారు గ్లోబల్ భాషలను నేర్చుకున్నారు; అయితే తమ భాషను మూలంగా నిలిపారు. ఇదే సూత్రం మనకు కూడా వర్తిస్తుంది. ఇంగ్లీష్, ఇతర అంతర్జాతీయ భాషల అధ్యయనం అవసరం. కాని అది తెలుగు స్థానాన్ని భర్తీ చేయకూడదు. పరస్పర సహజీవనం సాధ్యమే.


భవిష్యత్తు దిశలో చూస్తే 2050 నాటికి ప్రపంచ భాషా దృశ్యంలో గణనీయ మార్పులు రావచ్చని భాషా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల విస్తరణ వల్ల ప్రాంతీయ భాషలకు కొత్త అవకాశాలు లభించవచ్చు. కృత్రిమ మేధస్సు ఆధారిత అనువాద వ్యవస్థలు మెరుగుపడితే భాషా అవరోధాలు తగ్గుతాయి. ఈ సాంకేతిక అవకాశాలను తెలుగుకు అనుకూలంగా మలచుకోవడం మన బాధ్యత.

అంతిమంగా, "అంపశయ్య అనే కాడ కనుమరుగవుతున్న తెలుగు భాష" అనే భావనను శాశ్వత సత్యంగా మారనివ్వాలా, లేక పునరుజ్జీవన పిలుపుగా మార్చాలా అన్నది మన చేతుల్లో ఉంది. భాషను కాపాడటం అనేది కేవలం సాహిత్యవేత్తల పని కాదు; అది ప్రతి తల్లిదండ్రి, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడి బాధ్యత. మన మాటల్లో తెలుగు ఉంటేనే మన మట్టిలో తెలుగు నిలుస్తుంది. మన ఆలోచనల్లో తెలుగు వెలిగితేనే భవిష్యత్తు తరాలకు తెలుగు సజీవంగా అందుతుంది.

భాషను ప్రేమించడం అంటే గతాన్ని గౌరవించడం మాత్రమే కాదు; భవిష్యత్తును నిర్మించడం కూడా. మనం నేడు తీసుకునే చిన్న నిర్ణయాలు 25 సంవత్సరాల తర్వాత భాషా దృశ్యాన్ని నిర్ణయిస్తాయి. అందుకే ఇప్పుడు తీసుకునే చర్యలు అత్యంత కీలకం. అంపశయ్యగా మారే ప్రమాదాన్ని అవకాశంగా మార్చి, తెలుగు భాషను 21వ శతాబ్దంలో సృజనాత్మక శక్తిగా నిలబెట్టడం మన సమిష్టి సంకల్పం కావాలి.

# బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం





సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా గాయపడిన 8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. మృతుల్లో ఇప్పటి వరకు 11 మందిని పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అలాగే ఈ ప్రమాదంలో అనేమంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పేలుడు సమయంలో మొత్తం 30 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడుతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారు. పేలుడు శబ్దం విని స్థానికులు భారీగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉన్నారు.

# విష్ణు విన్యాసం మూవీ లీక్


## అందుకే త్వరగా విడుదల చేశాం

'విష్ణు విన్యాసం' మూవీ లీక్ అవడం వల్ల చాలా విషయాలు జరిగాయని అందుకే వారం గ్యాప్‌తో తన రెండు సినిమాలు విడుదల చేయాల్సి వచ్చిందని శ్రీవిష్ణు తెలిపారు. ఆయన కథానాయకుడిగా యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో రూపొందిన కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. నయన్ సారిక కథానాయిక. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ చక్కటి వినోదాన్ని పంచుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీవిష్ణు మాట్లాడారు. 'సినిమా లీక్ అవడం వల్ల షూటింగ్ హడావుడిగా అయిందన్నారు. స్క్రిప్ట్‌లో ఏమైనా మార్పులు చేశారా' అని అడగ్గా, 20 రోజుల పనిని ఏడు రోజుల్లో రాత్రి, పగలూ విరామం లేకుండా చేయాల్సి వచ్చింది. టీమ్ అంతా సహకారం అందించారు. అలా చేస్తేనే ఈ టైమ్‌కు రాగలిగాం. పూర్తి ఎ÷-లానింగ్ లేకుండా ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాల్సి వచ్చింది. దానివల్లే రెండు సినిమాలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చాయి. చెన్నై నుంచి ఈ సినిమాను లీక్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశాం. దీనిపై కేసు నడుస్తోంది. మా నిర్మాతని బ్లాక్ మెయిల్ చేశారు. ఆయనను బెదిరిస్తూ వాళ్లు పెట్టిన సందేశాలు, ఛాంబర్‌కు మేము చేసిన ఫిర్యాదులు అన్నీ మా దగ్గర ఉన్నాయి. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాలి. ప్రతి రీల్‌కు నిర్మాతను బ్లాక్ మెయిల్ చేశారు. విడుదల ముందురోజు వరకూ ఇదంతా జరిగింది. ఆ విషయంలో నిర్మాత చాలా ఇబ్బందిపడ్డారు. అలాగని మమ్మల్ని ఆందోళనకు గురి చేయలేదు' అని శ్రీవిష్ణు తెలిపారు.నిర్మాత సుమంత్ నాయుడు మాట్లాడుతూ.. 'వరుసగా ఈ సినిమాకు సంబంధించిన వీడియోలను నాకు పంపారు. ఆ సందేశాలు చూడగానే నా భవిష్యత్ కళ్ల ముందు కనపడింది. మా యూనిట్ నుంచే తెలియకుండా సన్నివేశాలు వెళ్లిపోయాయి. మాకు సినిమా క్లిప్‌లను పంపిన నెంబర్‌ను ట్రేస్ చేశాం. ఆ తర్వాత ఛాంబర్‌లో ఫిర్యాదు చేశాం. చాలా మానసిక క్షోభ అనుభవించాం. పరిస్థితి అదుపు తప్పడంతోనే మిగిలిన షూటింగ్ వేగంగా పూర్తి చేసి, ఈ సినిమాను తీసుకురావాల్సి వచ్చింది. అంతేకానీ, 'మృత్యుంజయ్' మూవీకి పోటీగా దీన్ని విడుదల చేయాలన్న ఉద్దేశం మాకు లేదు. ఆ చిత్ర నిర్మాత పరిస్థితిని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా అని అన్నారు.




# వెంకటప్పయ్య నాయుడుగా పాత్రలో మంచు మోహన్ బాబు

హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) ఫిబ్రవరి 28 :
ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ' శ్రీనివాస మంగాపురం ' సినిమాలో హీరోగా నటిస్తున్నాడు శ్రీనివాస మంగాపురం' మూవీలో సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఈ చిత్రంలో నటిస్తున్నారని మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. 'వెంకటప్పయ్య నాయుడు' అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనున్నారని తెలిపారు దీనిపై మోహన్ బాబు కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. " ఒక అద్భుతమైన ఉనికి. దృఢ నిశ్చయంతో కూడిన కథ.శ్రీనివాసమంగపురం వెంకటప్పయ్య నాయుడును అద్భుతమైన తీవ్రతతో పెద్ద తెరపైకి తీసుకువస్తుంది.అని మోహన్ బాబు పేర్కొన్నారు.







# రణబాలి నుంచి ఎందయ్యా సామీ సాంగ్ విడుదల

టాలీవుడ్ కొత్త జంట రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందనలకి స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇచ్చారు రణబాలి మేకర్స్. వీరిద్దరూ జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. ఈ సినిమాలో విజయ్ 'రణబాలి'గా, రష్మిక 'జయమ్మ'గా నటిస్తున్నారు. ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన వీరికి చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇస్తూ.. చిత్రంలోని రొమాంటిక్ మెలోడీ 'ఎందయ్య సామి' పాటను విడుదల చేశారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాట వినగానే ఆకట్టుకునేలా ఉంది. తెలుగులో 'ఎందయ్య సామి', తమిళంలో 'ఎదయ్యా సామి', హిందీలో 'ఓ మేరే సాజన్' అంటూ ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ మునుపటి 'గీత గోవిందం' రోజులను గుర్తు చేస్తోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (మమ్మీ ఫేమ్) కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.








## స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబేరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలకపాత్ర పోషిస్తుండగా, సీనియర్ నటి కాంచన కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో పాటు పోలీస్ డ్రామా ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు టీజర్ సూచిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు చైనీస్, కొరియన్ సహా పలు విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానుంది.


# దురంధర్ పార్ట్2 విడుదలకు సిద్ధం

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివేంజ్' విడుదలకు సిద్ధమవుతోంది. అయితే ఈ సినిమా రన్ టైమ్ వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సినిమా నిడివి 220 నిమిషాలుగా ఉన్నట్లు సమాచారం. అంటే ఈ చిత్రం దాదాపు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ రన్ టైమ్‌తో ప్రేక్షకులను అలరించబోతుంది. మొదటి భాగం 3 గంటల 34 నిమిషాలు తో పోలిస్తే ఇది 6 నిమిషాలు ఎక్కువ ఉన్నప్పటికీ, ప్రస్తుత కాలంలో అత్యంత సుదీర్ఘమైన నిడివి కలిగిన చిత్రాల జాబితాలో ఇది ఒకటిగా నిలుస్తోంది. ఈ చిత్ర కథాంశం విషయానికి వస్తే, మొదటి భాగంలో గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డకైట్‌ను అంతం చేసిన తర్వాత, హమ్జా అలీ మజారీ పాత్రలో రణవీర్ సింగ్ తన తదుపరి లక్ష్యమైన ఐఎస్ఐ వ్యూహకర్త 'బడే సాబ్' (మేజర్ ఇక్బాల్)ను ఎలా ఎదుర్కొన్నాడు అనే ఉత్కంఠభరితమైన అంశాలతో ఈ సీక్వెల్ సాగనుంది. రణవీర్ సింగ్‌తో పాటు ఈ చిత్రంలో సంజయ్ దత్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా మరియు అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, సారా అర్జున్ కథానాయికగా నటించింది. ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. అదే రోజున కన్నడ స్టార్ యాష్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ రెండు భారీ చిత్రాల మధ్య గట్టి పోటీ నెలకొననుంది.




# హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల

అన్ను మరియు వాసవి గణెళిషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం. నా నిజ జీవితంలో నేను చూసిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించాను. యువతకు కావాల్సిన హుషారును ఇస్తూనే, ఒక సరికొత్త థ్రిల్‌ను ఈ సినిమా పంచుతుంది' అని తెలిపారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ.. 'సినిమా ప్రథమార్థం అంతా యూత్‌ఫుల్ కంటెంట్‌తో ఎంట్టంల్గ÷న్ చేస్తే, ద్వితీయార్థంలో ఒక మెచ్యూర్డ్ పాయింట్ ఉంటుంది. సమాజంలో బాధ్యతాయుతమైన విషయాన్ని వినోదాత్మకంగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూశాక ఒక బాధ్యతను గుర్తిస్తారు. నటీనటులందరూ చాలా సహజంగా నటించారు. కచ్చితంగా ఇది పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది' అని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో అన్ను, వాసవి గణెళిషన్‌లతో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

**- బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా**

**- మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటించిన ఇరాన్**



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి28(వెలుతురు):**
పాకిస్థాన్– అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఎ÷–గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ్' అంటూ అఫ్గాన్ మీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బక్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది. మరోవైపు, పక్తియా, పక్తికా, ఖోస్ట్ వంటి సరిహద్దు ప్రావిన్సుల్లో పాక్ దాడులను ఎదుర్కొంటున్నామని తాలిబన్ ప్రతినిధి వెల్లడించారు. గురువారం పాక్ సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ దాడులు చేయడంతో తాజా ఘర్షణలు చెలరేగాయి. తాము చేసింది ప్రతీకారదాడులేనని తాలిబన్లు ప్రకటించుకున్నారు. ఆ వెంటనే పాక్ యుద్ధాన్ని ప్రకటించింది. దీంతో రెండువైపులా భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇక రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ముందుకొచ్చింది. పాకిస్థాన్ దాడులతో అఫ్గాన్ ప్రజలు వణికిపోయారు. 'భూకంపం వచ్చిందేమోనని మేమంతా అనుకున్నాం. ఎందుకంటే కొన్నిరోజుల క్రితం కాబుల్‌లో భూకంపం వచ్చింది. తర్వాత అవి దాడులని అర్థమైంది' అని కాబుల్ నివాసి ఒకరు వెల్లడించారు.

# ఎపిలో జోరుగా పెన్షన్ల పంపిణీ

**- విజయనగరంలో సిఎం చంద్రబాబు హాజరు**

**- పాలకొల్లులో మంత్రి నిమ్మల పంపిణీ**




**అమరావతి, ఫిబ్రవరి28(వెలుతురు):**
ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా సాగుతోంది. మార్చి1 ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే శనివారం పింఛన్లను పంపిణీ చేపట్టారు. ఉదయం 11 గంటల నాటికి సుమారు 82 శాతం మేర పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం 62.76 లక్షల మంది లబ్దిదారులకు రూ. 2,725 కోట్లు విడుదల చేసింది. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి పింఛన్లు పంపిణీ అయ్యాయి. స్వర్ణవార్డు, స్వర్ణగ్రామ సిబ్బంది.. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదుగా అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలస గ్రామంలో అక్కడ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. వృద్ధురాలికి పింఛన్ అందజేసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అసెంబ్లీ నుంచి ఎస్కేప్, శాసనమండలికి వాకౌట్, రోడ్డుపై రప్పా రప్పా సంస్కృతి వైసీపీదని విమర్శించారు. 2029లో అధికారంలోకి వస్తే రాక్షసత్వం ప్రదర్శిస్తా మన్న వైసీపీ వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. మానవత్వంతో పనిచేసే కూటమి ప్రభుత్వమా లేక రాక్షసత్వం గల వైసీపీనా అని ప్రజలు తేడా బేరీజు వేసుకోవాలన్నారు. జగన్.. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా తప్పిదాలు చేస్తున్నారని తెలిపారు. పురాణకాలంలో యజ్ఞాలను అడ్డుకున్న రాక్షసుల్లా నేడు అభివృద్ధిని, మంచి కార్యక్రమాలను అడ్డుకునే దుష్టశక్తిగా వైసీపీ తయారైందంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు.
దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్

## చీపురుపల్లి సిహెచ్‌సిలో ప్రారంభించిన చంద్రబాబు


**విజయనగరం, ఫిబ్రవరి28(వెలుతురు):**
దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్ జరుగుతోన్న వేళ ఎపి రాష్ట్రంలోనూ టీకా కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి సిహెచ్‌సిలో హెచ్‌పివి వేక్సినేషన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..గర్భాశయ కేన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్స్ వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే జీవితాంతం రక్షణ ఉంటుందని చెప్పారు. బాలికలు, వారి తల్లితండ్రులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకున్నారు. చీపురుపల్లి సిహెచ్‌సి పరిశుభ్రంగా ఉందని సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లండన్ అగ్నిప్రమాదంలో నిజామాబాద్ యువకుడు మృతి



**నిజామాబాద్, ఫిబ్రవరి28(వెలుతురు):**
లండన్‌లోని క్రొయిడాన్ ప్రాంతంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో ఎపి కి చెందిన గొంతి అభిషేక్ ప్రాణాలు కోల్పోగా, తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న నిజామాబాద్‌కు చెందిన సాయి శ్రీకర్‌ను వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. ఒకే రూమ్‌లో ఉంటున్న వీరు ఎంబీఏ పూర్తిచేసి పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అగ్నిప్రమాదం నుంచి తప్పించుకున్న మరో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. లండన్ డుప్పాస్ హిల్స్ టెర్రాస్‌లోని రెండు అంతస్తుల నివాసంలో రెండు రోజుల క్రితం గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సాయి శ్రీకర్ అవయవాలను దానం చేసేందుకు అంగీకరించినట్లు నిజామాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న అతడి తల్లిదండ్రులు వెల్లడించారు.

## జ్యుడిషియల్ అకాడమీకి నేడు శంకుస్థాపన




**అమరావతి, ఫిబ్రవరి28(వెలుతురు):**
రాజధాని అమరావతిలో ఆదివారం జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు మండలం దొండపాడు సమీపంలోని ఈ –4,ఎన్16 జంక్షన్ వద్ద 6.5 ఎకరాల్లో రూ165 కోట్ల వ్యయంతో జుడీషియల్ అకాడమీ నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం మంగళగిరిలోని అద్దె భవనంలో జ్యుడీషియల్ అకాడమీ కొనసాగుతోంది. హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్,సీఎం చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్,ఇతరులు హాజరుకానున్నారు. అకాడమీ శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లలో ప్రభుత్వం యంత్రాంగం నిమగ్నమైంది.

# గాంధీ సరోవర్ ప్రాజెక్ట్..

**- అభివృద్ధి మంత్రామా? పర్యావరణ విధ్వంసమా?**



**హైదరాబాద్, ఫిబ్రవరి28(వెలుతురు):**
హైదరాబాద్ లైఫ్ లైన్ అయిన మూసీ నదికి పూర్వ వైభవం తీసుకురావాలనే పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం 'గాంధీ సరోవర్' అనే ప్రతిష్టాత్మక రిజర్వాయర్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. బండ్లగూడ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా అటు వరదల ఉధృతిని అరికట్టడంతో పాటు, ఇటు నగరం నడిబొడ్డున పర్యావరణ సమతుల్యతను కాపాడాలని అధికారులు భావిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా రాబోయే ఈ మార్పు నగర ముఖచిత్రాన్నే మారుస్తుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. అయితే, మ్యాప్‌లో గీసిన ఈ ప్లాన్ క్షేత్రస్థాయిలో ఉన్న వేలాది కుటుంబాల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ముఖ్యంగా మధుపార్క్ వంటి కాలనీలు ఈ ప్రాజెక్టు వల్ల పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు లోనవుతున్నారు.అభివృద్ధి అనే పదానికి అర్థం తమ ఇళ్లను కూల్చడమేనా అని మధుపార్క్ నివాసితులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. దశాబ్దాల కాలంగా రూపాయి రూపాయి పోగేసి, ఎన్నో కలలతో కట్టుకున్న తమ గూడు ఒక్క రాత్రిలో అక్రమ కట్టడంగా మారిపోవడం వారిని కలిచివేస్తోంది. మార్కింగ్‌ల పేరుతో అధికారులు తిరుగుతుంటే, రేపు తమ పరిస్థితి ఏమిటన్న ఆందోళనతో ఆ ప్రాంత వాసులకు కంటిమీద కునుకు కరువైంది. కేవలం ఒక ప్రాజెక్టు కోసం తరతరాలుగా ఉంటున్న మనుషులను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుండి ఎలాంటి స్పష్టమైన భరోసా లభించకపోవడం ఈ కాలనీల్లో నిరసన జ్వాలలు ఎగిసిపడటానికి ప్రధాన కారణమైంది. ఈ వివాదంలో అత్యంత కీలకమైన అంశం చట్టపరమైన పత్రాలు. స్థానికుల వద్ద అన్ని అనుమతులతో కూడిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఉండగా, ఇప్పుడు ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని బఫర్ జోన్ లేదా ఎఫ్.టి.ఎల్ పరిధిలోకి వస్తుందని ప్రకటించడం గందరగోళానికి దారితీసింది. ఇన్నాళ్లూ మున్సిపల్ పన్నులు వసూలు చేసి, కరెంటు కనెక్షన్లు ఇచ్చి, రిజిస్ట్రేషన్లు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు అకస్మాత్తుగా అవన్నీ నిబంధనలకు విరుద్ధమని చెప్పడం విడ్డూరంగా ఉందని బాధితులు వాపోతున్నారు. చట్టబద్ధంగా కొనుక్కున్న ఆస్తులకు రక్షణ లేకపోతే సామాన్య మధ్యతరగతి మనిషి ఎవరిని నమ్మాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ డాక్యుమెంట్ల పంచాయితీ ఇప్పుడు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పెద్ద యుద్ధంగా మారింది.మరో కోణంలో చూస్తే, ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నగర భవిష్యత్తు కోసం అనివార్యమైనదిగా చూస్తోంది. మూసీ నదికి వచ్చే భారీ వరదలను నియంత్రించకపోతే భవిష్యత్తులో హైదరాబాద్‌కు ముప్పు తప్పదని, అందుకే గాంధీ సరోవర్ వంటి రిజర్వాయర్లు అవసరమని అధికారులు వాదిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం ద్వారా నగరానికి కొత్త కళ వస్తుందని, పర్యావరణ పరంగా కూడా ఇది ఎంతో మేలు చేస్తుందని వారి వాదన.

బాధితులకు తగిన పరిహారం అందిస్తామని లేదా డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇస్తున్నప్పటికీ, తమ సొంత ఇళ్లను వదిలి ఇరుకు గదుల్లోకి వెళ్లడానికి ప్రజలు ఏమాత్రం సిద్ధంగా లేరు.ప్రస్తుతం బండ్లగూడలో పరిస్థితి నిప్పుకణికలా ఉంది. ఒకవైపు సర్వేలు నిర్వహిస్తున్న అధికారులు, మరోవైపు తమ ఇళ్లను కాపాడుకోవడానికి ప్రాణాలకు తెగించి పోరాడుతున్న ప్రజలతో ఆ ప్రాంతం నిరంతరం యుద్ధభూమిని తలపిస్తోంది. అభివృద్ధి పేరుతో సామాన్యుల హక్కులను కాలరాయవద్దని పౌర సమాజం నుండి కూడా మద్దతు లభిస్తోంది. ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మొండిగా ముందుకు తీసుకెళ్తుందా లేక ప్రజల విజ్ఞప్తులను మన్నించి తన ప్రణాళికను సవరిస్తుందా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏది ఏమైనా, అభివృద్ధి కింద నలిగిపోతున్న సామాన్యుడి ఆవేదన మాత్రం హైదరాబాద్‌లో పెద్ద చర్చకు దారితీసింది.

# ఆశక్తిగా మారుతున్న చెన్నై రాజకీయాలు



**చెన్నై, ఫిబ్రవరి28(వెలుతురు):**
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముంగిట తమిళనాడు రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది.. మొన్నటి వరకు అక్కడ ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నది డీఎంకే, అన్నాడీఎంకే రెండు కూటములు మాత్రమే.. తాజాగా ఈ ఎన్నికల్లో నటుడు విజయ్ స్థాపించిన టివికే కూడా బరిలో ఉంది. ఇవి చాలదు అన్నట్లు ఇప్పుడు కొత్త పార్టీతో జయలలిత నెచ్చెలి శశికళ కూడా వస్తున్నారు. అంటే ఈ సారి తమిళనాడు ఎన్నికల పోరులో చతుర్ముఖ పోరు తప్పేలా లేదన్న టాక్ వినిపిస్తోంది. అయితే ఉన్నట్టుండి చిన్నమ్మ రాజకీయ పార్టీ ఏర్పాటు ఎవరి కోసం..? అదే ఇపుడు ఆ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత ఉన్నప్పుడు అన్ని తానే నడిపిన నాయకురాలు శశికళ అన్నది అందరికీ తెలిసిన విషయం. జయలలిత మరణం తర్వాత అక్రమాస్తుల కేసులో జైలుకెళ్లి విడుదలైన తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటున్న శశికళ ఇప్పుడు సొంతంగా రాజకీయ పార్టీ ప్రకటన చేశారు. ఇప్పటికే శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ ఆధ్వర్యంలో ఓ పార్టీ ఉంది. మళ్లీ ఎప్పుడు శశికళ మరో పార్టీ పెట్టాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అన్నదే ఇప్పుడు తమిళనాడులో చర్చనీయాంశంగా మారగా ఎందుకు అన్నది కూడా అందరికీ తెలిసిన విషయమే అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.తమిళనాడులో గతంలో రెండు కూటముల్లో ఉన్న పార్టీలు ఇప్పుడు అదే చోట లేదు. ఏ పార్టీ ఎప్పుడు ఏ కూటమిలో ఉంటుందో చెప్పలేని పరిస్థితి.. ఒకప్పుడు డీఎంకే తో ఉన్న పార్టీలు అన్నా డీఎంకే తో కలిస్తే తాజాగా అటు నుంచి ఇటు..ఇటు నుంచి అటు మారాయి.. ఇక అన్నా డీఎంకే లో చక్రం తిప్పిన నేతలు మాజీ ముఖ్యమంత్రి సైతం డీఎంకే గెలుపు కోరుతుండడం మరింత ఆసక్తిని రేపుతున్నాయి.ఆసక్తికరమైన రాజకీయాలకు కేరాఫ్ గా నిలిచే తమిళనాడులో ఇపుడు చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి.. తాజా పరిణామాలు అక్కడి రాజకీయాల్లో సంచలనంగా మారాయి. మొదటి నుంచీ డీఎంకే , అన్నాడీఎంకే అంటే ఉప్పు.. నిప్పు.. రెండు పార్టీల నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. అయితే తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కీలక నేతల ఆలోచనా తీరులో మార్పు వస్తోంది. జయలలిత ఉన్నపుడు అన్నీ తానై నడిపిన శశికళకు కూడా ఇప్పుడు డీఎంకే గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి.ఒకప్పుడు డీఎంకేతో సుదీర్ఘ కాలం కలిసి నడిచిన పీఎంకే పార్టీ ఇప్పుడు అన్నాడీఎంకే బీజేపీ కూటమితో జతకట్టింది. పీఎంకే అంటే తమిళనాడులో బలమైన వన్నియర్ సామాజికవర్గ ఓటు బ్యాంకు కలిగిన పార్టీ.. ఇక నటుడు దివంగత విజయ్ కాంత్ కు చెందిన డీఎండీకే పార్టీ డీఎంకే తో చేతులు కలిపింది. గతంలో 2011 ఎన్నికల్లో జయలలితతో కలిసి పోటీ చేసి విజయం సాధించి అధికారం దక్కించుకున్న చరిత్ర విజయ్ కాంత్ పార్టీకి ఉంది. అలాంటిది ఇపుడు అనూహ్యంగా డీఎంకేతో జత కట్టింది డీఎండీకే. పీఎంకే, డీఎండీకే అటు ఇటు మారాయి.ఇక కీలకమైన మరో రెండు పరిణామాలు కూడా ఉన్నాయి.. అందులో ఒకటి మాజీ సీఎం జయలలిత నమ్మిన బంటు ఓ పన్నీర్ సెల్వం డీఎంకే కు మద్దతుగా నిలవడం. సీఎం స్టాలిన్‌తో మాజీ సీఎం ఓపీఎస్ భేటీ అయిన స్టాలిన్‌కు మద్దతు తెలిపారు. డీఎంకే ఐదేళ్ల పాలనను పొగిడిన ఓపీఎస్.. వచ్చే ఎన్నికల్లో డీఎంకే మళ్లీ గెలుస్తుందని జోస్యం చెప్పారు. డీఎంకే పాలనపై ప్రజల్లో నమ్మకం ఉందని ఓపీఎస్ అన్నారు. తమిళనాడులో గంటగంటకు మారుతున్న రాజకీయ పరిణామాలతో ఎవరు ఎప్పుడు ఎవరితో కలుస్తారో గ్యారెంటీ లేని పరిస్థితి నెలకొంటోంది.కాగా అన్నాడీ ఎంకే టార్గెట్ గా పలు రాజ కీయ పార్టీలు రాజకీయ చదరంగంలో పావులు కదుపుతున్నాయి. ఒకప్పుడు తాను సారథ్యం ఆశించిన అన్నాడీఎంకే టార్గెట్ గా పార్టీ పెట్టేందుకు శశికళ ఏర్పాట్లు చేయడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అన్నాడీఎంకే పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకులో ప్రధానంగా దేవర్ సామాజిక వర్గం ఉంది. ఈ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత మాజీమంత్రి సెంగోట్టియన్ ఆ పార్టీని వీడి విజయ్ స్థాపించిన టీవీకే పార్టీలో చేరారు. ఇదే సామాజిక వర్గానికి చెందిన మాజీ సీఎం పన్నీర్ సెల్వం డీఎంకే కు మద్దతుగా నిలుస్తున్నారు. మరో వైపు అదే సమాజిక వర్గానికి చెందిన శశికళ కూడా కొత్తగా పార్టీని ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇవన్నీ అన్నాడీఎంకే ఓటు బ్యాంకు కు గండి కొట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అన్నాడీఎంకేను మ్యాగ్జిమ్ డ్యామేజ్ చేసి విజయ్ పార్టీకి సహకరించడమే శశికళ ఎత్తుగడ అన్న ప్రచారం కూడా జరుగుతోంది.జయలలిత జయంతి సభలో శశికళ పార్టీ ప్రకటన చేశారు. తమ పార్టీ జెండా అజెండా ఏంటన్నది వివరించారు.. పార్టీ పేరు మాత్రం త్వరలోనే ప్రకటిస్తానని చెప్పారు.. మొత్తానికి ఎన్నికల తేదీని ఈసీ ప్రకటించకముందే తమిళ రాజకీయాలు రంజుగా మారుతున్నాయి

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com